సంపుటి: 1 | సంచిక: 223 | పేజీలు: 6 | వెల: 2/- https://yaadharthavaadhi.in సోమవారం, 13 మార్చి 2023

Circulated in: Hyderabad, Siddipet, Sircilla, Khammam, Karimnagar, Nizamabad, Jangaon, Warangal, Mahaboobnagar, Kurnool, Vijayawada, Rajahmundry, Vizag

బెంగళూరు-మైసూరు ఎక్స్‌ప్రెస్ హైవేను
ప్రారంభించిన మోడీ

కర్ణాటకలో
పర్యటించిన ప్రధాని

మాండ్య, మార్చి12 (యదార్థవాది) బెంగళూరు-మైసూరు ఎక్స్ ప్రెస్ హైవేను ప్రధాని నరేంద్ర మోదీ ఆదివారం ప్రారంభించారు. కర్ణాటకలోని మాండ్య జిల్లాలో ఈ ప్రారంభోత్సవానికి -మిగతా 2లో

దేశంలో హింస
బాగా తగ్గింది

సీఐఎస్ఎఫ్ వేదుకల్లో అమిత్ షా

హైదరాబాద్, మార్చి12 (యదార్థవాది): ఉగ్రవాదంపై ప్రధాని మోదీ ప్రభుత్వం అవలంభిస్తున్న జీరో టాలరెన్స్ విధానం రాలేయే కాలంలోనూ కొన సాగుతుందని కేంద్ర -మిగతా 2లో

కాంగ్రెస్‌కు
మాజీ సీఎం రాజీనామా

పార్టీ అధ్యక్షుడికి రాజీనామా లేఖ పంపిన
కిరణ్ కుమార్ రెడ్డి
త్వరలో బీజేపీలో చేరనున్న
కిరణ్ కుమార్ రెడ్డి..?

అమరావతి, మార్చి12 (యదార్థవాది): ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి కిరణ్ కుమార్ రెడ్డి తాజాగా కాంగ్రెస్ -మిగతా 2లో

సీఎం కేసీఆర్ దంపతులకు
అస్వస్థత

ఆస్పత్రికి తరలించిన కుటుంబ సభ్యులు

సాధారణ చెకప్‌లో భాగంగానే ఆసుపత్రికి వచ్చారన్న వైద్యులు

హైదరాబాద్, మార్చి12 (యదార్థవాది) తెలంగాణ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు అస్వస్థతకు గురయ్యారు. ఆదివారం ఉదయం నుంచి కడుపునొప్పితో బాధపడుతున్న ఆయన్ను గచ్చిబౌలిలోని ఏఐజీ ఆస్పత్రికి కుటుంబ సభ్యులు తరలించారు. ఆస్పత్రిలో కేసీఆర్‌కు ప్రత్యేక వైద్య బృందం పరీక్షలు చేసింది. ఎండోస్కోపీ పరీక్షలు చేశారు వైద్యులు. అయితే జనరల్ చెకప్‌లో భాగంగానే ముఖ్యమంత్రి దంపతులు ఆస్పత్రికి వచ్చినట్లు ఏఐజీ ఆస్పత్రి వర్గాలు తెలిపాయి. మెడికల్ చెకప్ కోసం కేసీఆర్ ఎప్పుడూ యశోద, నిమ్స్ ఆస్పత్రులకు -మిగతా 2లో

రాష్ట్ర వ్యాప్తంగా
ఆత్మీయ సమ్మేళనాలు

ప్రతి 10 గ్రామాలు యూనిట్‌గా సమ్మేళనాలు.. నాయకులు ప్రజల్లోనే ఉండాలి

60 లక్షల పార్టీ సభ్యులను చైతన్య పరచాలి

జిల్లా అధ్యక్షులు, కార్యదర్శులతో మంత్రి కేటీఆర్ వీడియో కాన్ఫరెన్స్

హైదరాబాద్, మార్చి12 (యదార్థవాది) జిల్లా పార్టీ అధ్యక్షులు, జనరల్ సెక్రెటరీలతో భారత రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కేటీఆర్ టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. భారత రాష్ట్ర సమితి పార్టీని మరింత బలోపేతం చేస్తూ, 60 లక్షల పార్టీ క్రియాశీలను మరింత వైవిధ్యవంతంగా కార్యక్రమాలను చేపట్టాలని పార్టీ నిర్దేశించింది. ఆయన తెలిపారు. పార్టీ అధ్యక్షులు, గౌరవ ముఖ్యమంత్రి కేసీఆర్ సూచనల మేరకు పార్టీ కొన్ని కార్యక్రమాలను స్థూలంగా రూపొందించింది. ప్రజాప్రతినిధులు వీలయినంత వరకు ప్రజల్లోనే ఉండాలన్న ఉద్దేశ్యంతో ఈ కార్యక్రమాలను రూపొందించారు. మున్నూరు కేటీఆర్. ఇందులో భాగంగా పార్టీ శ్రేణులతో ఆత్మీయ సమ్మేళనాల నిర్వహణ చేపట్టాలని పార్టీ నిర్దేశించింది, పార్టీలో పనిచేసే కింది స్థాయి కార్యకర్త నుంచి మొదలుకొని ప్రజాప్రతినిధులు, రాష్ట్ర స్థాయి నాయకులందరి మధ్య ఒక ఆత్మీయ అనుబంధాన్ని బలోపేతం చేసే విధంగా ఈ కార్యక్రమాలను రూపొందించడం జరిగిందన్నారు. అంతేకాకుండా.. బీఆర్ఎస్ పార్టీకి కార్యకర్తలే బలం. వారితో ఆత్మీయ సమ్మేళనాలు నిర్వహించాలి. ఇందుకు ఎమ్మెల్యేలు బాధ్యత తీసుకోవాలని సూచన. ప్రతీ పది గ్రామాలను యూనిట్‌గా తీసుకొని ఎమ్మెల్యేలు -మిగతా 2లో

టీఎస్‌పీఎస్సీలో 'హానీట్రాప్'.. ప్రశ్నపత్రం లీక్

15, 16 తేదీల్లో జరగాల్సిన పరీక్షల రద్దు

హైదరాబాద్, మార్చి12 (యదార్థవాది) : తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్‌కు చెందిన పేపర్ లీకేజీ కేసులో కీలక విషయాలు వెలుగు చూశాయి. టీఎస్‌పీఎస్ లో ఉన్నత అధికారికి పీఏగా ఉన్న ప్రవీణ్ ప్రేమయం ఉన్నట్లుగా పోలీసులు గుర్తించారు. టీఆర్ఎస్‌వీఎస్ కంప్యూటర్లు హ్యాకింగ్ కాలేదని అధికారులు గుర్తించారు టీఎస్‌పీఎస్‌లో పనిచేసే కీలక వ్యక్తికి హనీట్రాప్ చేసి చేసుకుందని పోలీసులు -మిగతా 2లో

నేడు ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్

పోలింగ్ బూతులకు చేరిన
అధికారులు, ఎన్నికల సామగ్రి

హైదరాబాద్, మార్చి12 (యదార్థవాది) తెలంగాణ రాష్ట్రంలో టీచర్, గ్రాడ్యుయేట్, స్థానిక సంస్థల కోటా ఎమ్మెల్సీ ఎన్నికలకు సర్వం సిద్ధం చేసిన ఎన్నికల కమిషన్. ఏపీ విషయానికి వస్తే.. 3 గ్రాడ్యుయేట్, 2 టీచర్స్, 4 స్థానిక సంస్థల ఎమ్మెల్సీ స్థానాలకు ఎన్నికలు జరగాల్సివుంది. సోమవారం ఉదయం 8 గంటల -మిగతా 2లో

పాతబస్తీలో భారీ
అగ్నిప్రమాదం

భయంతో స్థానికుల పరుగులు

హైదరాబాద్, మార్చి12 (యదార్థవాది) హైదరాబాద్‌లోని పాతబస్తీ మీర్ ఆలం పార్క్ వద్ద భారీ అగ్ని ప్రమాదం సంభవించింది. ఓ ఫర్నీచర్ గోదాంలో ఒక్కసారిగా మంటలు ఎగిసిపడ్డాయి. గోదాంలో మంటలు ఉవ్వెత్తున ఎగిసిపడుతూ.. త్వరితగతిన వ్యాపిస్తూ ఉండడంతో ఆ ప్రాంతాన్ని పెద్ద ఎత్తున పొగ అలుముకుంది. దట్టమైన పొగతో ఆ ప్రాంతంలో నివాసముంటున్న స్థానికులు తీవ్ర -మిగతా 2లో

పచ్చని పల్లెలో స్మశానానికి కులాల రంగు

పోలీస్ పహారాలో దామరగిద్ద
అధికార యంత్రాంగం కదిలేనా?
ఎవరి స్వార్థ రాజకీయాల కోసం ఈ తతంగం
అన్నదమ్ముల్లా కలిసి మెలిసి ఉన్న గ్రామములో
కుల చిచ్చు పెట్టిన కారకులెవరు?
సామరస్యంగా పరిష్కరించుకోవాల్సిన సంఘటన
ఎందుకు ఉగ్రరూపం దాల్చింది?
అధికార యంత్రాంగం కళ్లు మూసుకుందా..?

రంగారెడ్డి, మార్చి12(యదార్థవాది) స్మశాన వాటిక వివాదంలో చేవెళ్ల మండలం దామరగిద్ద గ్రామం పక్షం రోజులు గా పోలీసు పహారాలో అట్టుడుకుతుంది. గ్రామంలో ప్రభుత్వం లక్షలు ఖర్చు చేసి నిర్మాణం చేసిన వైకుంఠ దామంలో కులాలకతీతంగా దహన సంస్కారాలు చేయాలని చట్టం ఉంది. అయితే బీసీ వర్గం వారు -మిగతా 2లో

జనసేనలో చేరిన మాజీ ఎమ్మెల్యేలు

పవన్ సమక్షంలో టీవీ రామారావు, ఈదర హరిబాబు చేరిక

మంగళగిరి, మార్చి12 (యదార్థవాది): వచ్చే అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో పార్టీని అన్ని రకాలుగా బలోపేతం చేయాలని జనసేన అధినేత పవన్ కళ్యాణ్ భావిస్తున్నారు. త్వరలోనే ఆయన రాష్ట్ర వ్యాప్తంగా బస్సు యాత్ర చేయనున్నారు. అలాగే పార్టీలోకి చేరికలకు కూడా పవన్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. టీడీపీ, వైసీపీ, బీజేపీలకు చెందిన పలువురు నేతలు ఇప్పటికే జనసేన పెద్దతో టచ్‌లో వున్నట్లుగా తెలుస్తోంది. తాజాగా ఆదివారం జగ్గయ్యపేట మాజీ ఎమ్మెల్యేలు జనసేనలో చేరారు. కొవ్వూరు మాజీ ఎమ్మెల్యే టీవీ రామారావు, ఒంగోలు మాజీ ఎమ్మెల్యే ఈదర హరిబాబులు మంగళగిరిలోని పార్టీ కార్యాలయంలో పవన్ సమక్షంలో జనసేనలో చేరారు. వీరితో పాటు భీమిలికి చెందిన కొందరు వైసీపీ నేతలు కూడా జనసేనలో చేరారు. ఇదిలావుండగా.. ఆంధ్రప్రదేశ్‌లో మరికొద్ది నెలల్లో ఎన్నికలు -మిగతా 2లో

అన్నీ నియోజకవర్గాల్లో వైసీపీ
ఆవిర్భావ ఉత్సవాలు

ఎవరెన్ని కుట్రలు చేసినా వైసీపీకే ఓటమి ఉండదు

12 ఏళ్లుగా జగన్ అధర్మపంతంగా
పార్టీని నడుపుతున్నారు
పార్టీ ఆవిర్భావ వేడుకల్లో సజ్జల

అమరావతి, మార్చి12(యదార్థవాది) వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ 13వ ఆవిర్భావ వేడుకలు రాష్ట్రవ్యాప్తంగా ఘనంగా నిర్వహిస్తున్నారు. పార్టీ కేంద్ర కార్యాలయం పిలుపు మేరకు అన్ని నియోజకవర్గాల్లో నేతలు పార్టీ జెండాలు ఎగురవేశారు. వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కేకులు కట్ చేసి పలు సేవా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. తాడేపల్లిలోని వైఎస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయంలో ప్రభుత్వ సలహాదారు, పార్టీ ప్రధాన కార్యదర్శి సజ్జల రామకృష్ణారెడ్డి పార్టీ జెండాను ఎగురవేశారు. అనంతరం -మిగతా 2లో

చేసి ఇలాంటి పరిస్థితి ఇంకె వరికి రాకుండా అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని కోరారు.

దేశంలో హింస బాగా తగ్గింది

(మొదటిపేజీ తరువాయి)

హెూంమంత్రి అమిత్ షా స్పష్టం చేశారు. హైదరాబాద్‌లోని నేషనల్ ఇండస్ట్రియల్ సెక్యూరిటీ అకాడమీ (ఎన్ఐఎస్ఏ)లో ఆదివారం 54వ సెంట్రల్ ఇండస్ట్రియల్ సెక్యూరిటీ ఫోర్స్ (సీఐఎస్ఎఫ్) రైజింగ్ డే పరేడ్‌లో కేంద్ర హెూంమంత్రి అమిత్ షా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దేశంలోని ఏ ప్రాంతంలోనైనా వేర్పాటువాదం, ఉగ్రవాదం, దేశవ్యతిరేక కార్యకలాపాలను కఠినంగా ఎదుర్కొంటామన్నారు. గత తొమ్మిదేళ్లలో అంతర్గత భద్రతా సవాళ్లను ఎన్ డీఏ ప్రభుత్వం విజయవంతంగా ఎదుర్కొందని, కాశ్మీర్ లో హింస గణనీయంగా తగ్గుతోందని అమిత్ షా తెలిపారు. ఈశాన్య, వామపక్ష తీవ్రవాద ప్రభావిత ప్రాంతాల్లో తిరుగుబాటు కూడా తగ్గిందని, ప్రజల విశ్వాసం పెరుగుతోందని కేంద్ర మంత్రి పునరుద్ఘాటించారు.

ఉగ్రవాద కార్యకలాపాల్లో పాల్గొంటున్న వారి సంఖ్య తగ్గుతోందని, చాలా మంది ఆయుధాలు వదులుకుని ప్రధాన స్రవంతిలో చేరుతున్నారని అమిత్ షా తెలిపారు. హకీంపేటలోని సీఐఎస్ఎఫ్ నేషనల్ ఇండస్ట్రియల్ సెక్యూరిటీ అకాడమీ (ఎన్ఐఎస్ఏ)లో తొలిసారిగా సీఐఎస్ఎఫ్ వార్షిక రైజింగ్ డే వేడుకలను నిర్వహిస్తోంది.

భారత పార్లమెంటు చట్టం ప్రకారం 1969 మార్చి 10న సీఐఎస్ఎఫ్ ఏర్పాటైంది. అప్పటి నుంచి ప్రతి ఏటా మార్చి 10న సీఐఎస్ఎఫ్ రైజింగ్ డేను నిర్వహిస్తున్నారు. ఈ ఏడాది సీఐఎస్ఎఫ్ వార్షిక రైజింగ్ డే వేడుకలు నేడు హైదరాబాద్ లో జరుగుతున్నాయి. భారత అంతర్గత భద్రతకు సీఐఎస్ఎఫ్ మూలస్తంభాల్లో ఒకటని అమిత్ షా శనివారం అన్నారు. దేశ రాజధాని న్యూఢిల్లీ వెలుపల సీఐఎస్ఎఫ్ 'రైజింగ్ డే' వేడుకలను నిర్వహించడం ఇదే తొలిసారి అని అధికారులు తెలిపారు. ప్రతీ ఏటా ఢిల్లీ శివార్లలోని ఘజియాబాద్ లోని సీఐఎస్ ఎఫ్ మైదానంలో జరిగేది.

జనసేనలో చేరిన మాజీ ఎమ్మెల్యేలు

(మొదటిపేజీ తరువాయి)

జరగనున్న నేపథ్యంలో అన్ని పార్టీల్లోని ఆశావహులు తమ ప్రయత్నాలు ముమ్మరం చేశారు. టికెట్ వస్తుందన్న భరోసా వుంటే ఓకే.. లేనిపక్షంలో పార్టీ మారేందుకు కూడా కొందరు వెనుకాడటం లేదు. ఇప్పటికే దీనికి సంబంధించి గ్రౌండ్ వర్క్ కూడా స్టార్ట్ చేసేశారు. ముఖ్యంగా అధికార వైపీపీకి చెందిన పలువురు నేతలు పక్కచూపులు చూస్తున్నారు. ఇప్పటికే కొందరు టీడీపీ, జనసేన నేతలతో టచ్‌లో వున్నారు. తాజాగా వైసీపీ నేత, మంగళగిరి మాజీ ఎమ్మెల్యే కాండ్రు కమల జనసేనలో చేరుతారనే ప్రచారం జరుగుతోంది. ప్రస్తుతం మంగళగిరిలోని ఆ పార్టీ కేంద్ర కార్యాలయంలో బీసీ సదస్సు జరిగింది. ఈ కార్యక్రమానికి కమల హాజరుకావడం రాజధాని ప్రాంతంలో హాట్ టాపిక్‌గా మారింది. వైసీపీలో వుండి జనసేన పార్టీ నిర్వహిస్తున్న కార్యక్రమానికి వెళ్లడం ఏంటంటూ చర్చ నడుస్తోంది. త్వరలోనే కాండ్రు కమల జనసేనలో చేరుతారంటూ ప్రచారం జరుగుతోంది.

మంగళగిరిలో బలంగా వున్న పద్మశాలి సామాజిక వర్గానికి చెందిన కాండ్రు కమల కాంగ్రెస్ నుంచి తన రాజకీయ ప్రస్థానాన్ని ప్రారంభించారు. మంగళగిరి మున్సిపల్ ఛైర్మన్‌గా, ఎమ్మెల్యేగా పనిచేశారు. రాష్ట్ర విభజన తర్వాత రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ భూస్థాపితం కావడంతో ఆమె రాజకీయాలకు దూరంగా వుంటూ వస్తున్నారు. ఈ క్రమంలో టీడీపీలో చేరి టికెట్ ఆశించారు. అయితే అధిష్టానం మంగళగిరి సీటును నారా లోకేష్‌కు కన్ఫర్మ్ చేయడంతో కమల నిరాశకు లోనయ్యారు. అయితే 2019 ఎన్నికలకు కొద్దిరోజుల ముందు వైఎస్ జగన్ సమక్షంలో వైసీపీలో చేరారు. అప్పటి నుంచి ఆమె అధికార పార్టీలోనే కొనసాగుతున్నారు. కానీ ఏ కార్యక్రమానికి కమల హాజరుకావడం లేదు.

రాష్ట్ర వ్యాప్తంగా...
వైసిపి ఆవిర్భావ ఉత్సవాలు

(మొదటిపేజీ తరువాయి)

మాట్లాడిన ఆయన.. గత 12 ఏళ్లుగా సీఎం జగన్ పార్టీని ఆదర్శవంతంగా నడుపుతున్నారని అన్నారు. నిరంతరం ప్రజల్లో ఉన్న నాయకుడు జగన్ అని కొనియాడారు. ప్రతిపక్షంలో ఉన్నా నిరంతరం ప్రజల కోసం పోరాడారని సజ్జల గుర్తు చేశారు. అధికారంలోకి వచ్చాక ప్రజల ఆకాంక్షలకు తగ్గట్టుగా సీఎం జగన్ పరిపాలన సాగిస్తున్నారన్నారు. అవినీతి లేకుండా ప్రజలకు పారదర్శక పాలన అందిస్తున్నారన్నారు. విద్య, వైద్య రంగాల్లో దేశంలోనే ఆదర్శంగా నిలిచేలా జగన్ అనేక సంస్కరణలు తీసుకొచ్చారని కొనియాడారు. దేశ చరిత్రలోనే ఎవ్వరూ చెయ్యని రీతిలో ఉద్యోగాల భర్తీ చేశారన్నారు. సచివాలయ వ్యవస్థతో పరిపాలన స్వరూపాన్ని మార్చేశారన్నారు. మహిళలకు, బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీలకు 50 శాతం రిజర్వేషన్లు తీసుకొచ్చిన పార్టీ మరొకటి లేదన్నారు. ప్రజలకు జవాబుదారీగా వైఎస్ జగన్ ప్రభుత్వం నడుస్తోందని సజ్జల అన్నారు. సీఎం జగన్ తన అధికారాన్ని బాధ్యతగా భావించి పని చేస్తున్నారన్నారు. ప్రజాస్వామ్యంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఓ రోల్ మోడల్ అని వ్యాఖ్యనించారు. వైఎస్సాఆర్ పార్టీకి ఎప్పటికి ఓటమి ఉండదని..ఎంత మంది కుట్రలు చేసినా వైసీపీని ఏం చేయ్యలేరని అన్నారు.

మన ప్రయాణం ఎప్పటికీ ఇలాగే కొనసాగాలి.. సీఎం జగన్

వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ 12 వసంతాలు పూర్తి చేసుకుని ఆదివారం 13వ సంవత్సరంలోకి అడుగు పెట్టింది. రాష్ట్ర వ్యాప్తంగా అన్ని నియోజకవర్గాల్లో పార్టీ ఆవిర్భావ వేడుకలను నేతలు, కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వైఎస్సార్‌సీపీ అభిమానులకు, కార్యకర్తలకు, నాయకులకు, రాష్ట్ర ప్రజలందరికీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. పార్టీ ఆవిర్భావ దినోత్సవంపై సీఎం జగన్ ట్వీట్ చేశారు.

ఆత్మగౌరవానికి ప్రతీక.. సవాళ్లే సోపానాలుగా..

'గత 12 ఏళ్లుగా నా ఈ ప్రయాణంలో నాతో నిలబడి, నాకు వెన్నుదన్నుగా ఉన్న ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు. మన పార్టీ జెండాను తమ గుండెగా మార్చుకున్న నా కార్యకర్తలకు పేరు పేరునా కృతజ్ఞతలు. మన ప్రయాణం ఎప్పటికీ ఇలాగే కొనసాగుతూ ఉండాలని కోరుకుంటున్నాను' అంటూ సీఎం జగన్ ట్వీట్ చేశారు.

ఈ ఆత్మీయ సమ్మేళనాలను రెండు నెలల్లోపు పూర్తి చేయాలి. ఏప్రిల్ లో పార్టీ ఆవిర్భావ దినోత్సవం నాటికి ఈ ఆత్మీయ సమ్మేళన నిర్వహణ పూర్తి కావాలి. ఈ దిశగా జిల్లా అధ్యక్షులు తమ పరిధిలోని అన్ని గ్రామాలను కవర్ చేసేలా, 10 గ్రామాలకు ఒక యూనిట్లుగా విభజించి%ా% ఆయా యూనిట్లలో జరిగే ఆత్మీయ సమ్మేళనాలకు సంబంధించిన సంపూర్ణమైన షెడ్యూల్ (క్యాలండర్) పార్టీకి వెంటనే అందించాలి. ఏరోజు ఏఏ యూనిట్ లో, ఎక్కడ అత్మీయ సమావేశం నిర్వహిస్తున్నారో తేదీలతో సహా పార్టీ వివరాలు అందించాలి.

దీంతోపాటు జిల్లా పార్టీ కార్యాలయాలు అన్నింటిని ప్రారంభించుకోవాలి. ఈ కార్యక్రమం కూడా ఏప్రిల్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం నాటికి పూర్తి కావాలి. దీనికి సంబంధించిన షెడ్యూల్ వెంటనే సిద్ధం చేయాలి. ఈ విషయంలో పార్టీతో అంబేద్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేస్తున్నాం. మరోవైపు పరిపాలన ఆత్మగౌరవ చిహ్నం అయిన నూతన సచివాలయనికి సైతం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పేరు పెట్టినాము. దళిత బంధు కార్యక్రమాన్ని ప్రారంభించి, విజయవంతంగా ముందుకు తీసుకుపోతున్నాం. ఈ విధంగా దేశ చరిత్రలో ఏ పార్టీ కూడా బిఆర్ అంబేద్కర్ గారి వారసత్వాన్ని స్ఫూర్తిని ఇంత గొప్పగా గౌరవించుకోలేదు. మన ప్రభుత్వం మన పార్టీ చేపట్టిన ఈ అద్భుతమైన కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లే విధంగా ఆయన జయంతి ఉత్సవాలనురాష్ట్ర వ్యాప్తంగా జరుపుకోవాలి.

జూన్ 1 న అమరవీరుల స్థూపం ఆవిష్కరణ నేపథ్యంలో విస్తృతంగా పలు కార్యక్రమాలను చేపట్టాలి. దీంతోపాటు 2023-24 విద్య సంవత్సరం జూన్ నెల నుంచి ప్రారంభమవుతున్న నేపథ్యంలో పార్టీ విద్యార్థి నాడు నియోజకవర్గాల వారిగా పార్టీ ప్రతినిధుల సమావేశాలను నిర్వహించుకోవాలి. బిఆర్ఎస్ పార్టీ ఆవిర్భావం నేపథ్యంలో ఏప్రిల్ 25న పార్టీ జెండాల ఆవిష్కరణ అనంతరం నియోజకవర్గ కేంద్రాల్లో ఉదయం నుంచి సాయంత్రం వరకు ప్రజాప్రతినిధుల సభ నిర్వహించడం జరుగుతుంది. ఈరోజు టెలికాన్ఫరెన్స్ పేర్కొన్న అంశాలను పార్టీ ఇచ్చిన కార్యాచరణపైన ఈ వారంలోనే నేరుగా పార్టీ కార్యాలయంలో సమావేశం ఉంటుంది. ఈ సమావేశం నాటికి ఈరోజు చర్చించిన కార్యక్రమాల పైన ఒక స్థూలమైన ప్రణాళికను సిద్ధం చేసుకొని రావాలని విజ్ఞప్తి చేస్తున్నాను. గౌరవ ముఖ్యమంత్రి పార్టీ అధ్యక్షులు కేసీఆర్ గారి నాయకత్వంలో పార్టీని మరింతగా ప్రజల్లోకి తీసుకువెళ్లేలా అందరం కలిసికట్టుగా పనిచేద్దామని మంత్రి కేటీఆర్ పిలుపునిచ్చారు.

నేడు ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్

(మొదటిపేజీ తరువాయి)

నుంచి సాయంత్రం 4 గంటల వరకు ఓటింగ్ జరగనుంది. ఉత్తరాంధ్ర పట్టభద్రుల విషయానికి వస్తే ఆరు జిల్లాల్లో 331 పోలింగ్ కేంద్రాల్లో .. 2 లక్షల 9 వేల మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. ప్రకాశం-నెల్లూరు-చిత్తూరు, కడప-అనంతపురం-కర్నూలు, శ్రీకాకుళం-విజయనగరం-విశాఖ జిల్లాల్లో గ్రాడ్యుయేట్.. ప్రకాశం-నెల్లూరు-చిత్తూరు, కడప-అనంతపురం-కర్నూలు జిల్లాల్లో ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలు జరగనున్నాయి. ఈ నెల 16న ఓట్ల లెక్కింపు జరగనుంది. అదే రోజున ఫలితాలను ప్రకటించనున్నారు. ఇక తెలంగాణ విషయానికి వస్తే 1 టీచర్, 1 స్థానిక సంస్థల ఎమ్మెల్సీ స్థానానికి ఎన్నికలు జరగనున్నాయి. హైదరాబాద్-రంగారెడ్డి-మహబూబ్ నగర్ టీచర్ ఎమ్మెల్సీ, హైదరాబాద్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికల నిర్వహణకు ఎన్నికల సంఘం అన్ని ఏర్పాట్లు చేసింది. మహబూబ్ నగర్-రంగారెడ్డి-హైదరాబాద్ టీచర్ ఎమ్మెల్సీ స్థానానికి మొత్తం 137 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు అధికారులు తెలిపారు.

ఇదిలా ఉంటే.. తెలంగాణలో ఎమ్మెల్యే కోటాలో మూడు ఎమ్మెల్సీ స్థానాలకు ఎన్నికలకు జరగనున్న సంగతి తెలిసిందే. ఈ మూడు స్థానాలకు బీఆర్ఎస్ అభ్యర్థులను ఆ పార్టీ అధినేత, తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రకటించారు. కుర్మయ్యగారి నవీన్ కుమార్, దేశపతి శ్రీనివాస్, చల్లా వెంకట్రామిరెడ్డి పేర్లను ఖరారు చేశారు. అసెంబ్లీలో బీఆర్ఎస్ పార్టీకి భారీ బలం ఉన్న నేపథ్యంలో వీరి ఎన్నిక లాంఛనం కానుంది.

బెంగళూరు-మైసూరు ఎక్స్‌ప్రెస్ హైవేను
ప్రారంభించిన మోడీ

ప్రధాని మోడీకి ఘన స్వాగతం

(మొదటిపేజీ తరువాయి)

సంబంధించిన బహిరంగ సభ జరిగింది. 118 కిలోమీటర్ల పొడవైన ఈ ఎక్స్ ప్రెస్ వే వల్ల బెంగళూరు-మైసూరు మధ్య ప్రయాణ సమయం మూడు గంటల నుంచి 75 నిమిషాలకు తగ్గుతుంది. ఈ సందర్భంగా ప్రధాని నరేంద్ర మోడీ మాట్లాడుతూ.. గత కొన్ని రోజులుగా బెంగళూరు-మైసూరు ఎక్స్ ప్రెస్ హైవేకు సంబంధించిన ఫొటోలు సోషల్ మీడియాలో వైరల్ గా మారాయని అన్నారు. మన దేశ అభివృద్ధిని చూసి యువత ఎంతో గర్వపడుతోందని చెప్పారు. ఈ ప్రాజెక్టులన్నీ శ్రేయస్సు, అభివృద్ధికి బాటలు వేస్తాయని తెలిపారు. అంతేకాకుండా బెంగళూరు, మైసూరు కర్ణాటకలోని ముఖ్యమైన నగరాలని ప్రధాని పేర్కొన్నారు. ఒక నగరం టెక్నాలజీకి, మరో నగరం సంప్రదాయానికి ప్రసిద్ధి చెందిందని ప్రధాని చెప్పారు. సాంకేతిక పరిజ్ఞానం ద్వారా రెండు నగరాలను అనుసంధానించడం చాలా ముఖ్యమైనదని అన్నారు. బెంగళూరు-మైసూరు ఎక్స్ ప్రెస్ హైవే నిర్మాణం 2018లో ప్రారంభమైంది. కోవిడ్-19 మహమ్మారి ఎన్నో సవాళ్లు విసిరినప్పటికీ కేవలం రెండు సంవత్సరాలలో రికార్డు సమయంలో ఈ హైవే పూర్తయింది. 119 కిలోమీటర్ల కారిడార్ ఆరు లేన్ల మార్గం కాగా.. ఎక్స్ ప్రెస్ వేకు ఇరువైపులా రెండు లేన్ల సర్వీస్ రోడ్లు ఉన్నాయి. దీంతో ఇది 10 లేన్ల కారిడార్ గా మారింది. 69 బస్ బేలు, 49 అండర్ పాస్ లు, 13 ఓవర్ పాస్ లు, ఇరువైపులా ఫెన్సింగ్ లు ఉన్నాయి. ఈ హైస్పీడ్ ఎక్స్ ప్రెస్ వేపై బైకులు, ఇతర స్లో స్పీడ్ వాహనాలను అనుమతించరు. ఇందులో రెండు టోల్ ప్లాజాలు, ఒక సర్వీస్ రోడ్డు కూడా ఉంది.

కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భారత్ మాల పరియోజన (బీఎంపీ)లో భాగంగా ఈ ఎక్స్ ప్రెస్ వేను రెండు దశల్లో నిర్మించారు. మొదటి భాగం నిడఘట్ట- మైసూర్ మధ్య 61 కిలోమీటర్లు, రెండో విభాగం బెంగళూరు-నిడఘట్ట మధ్య 58 కిలో మీటర్లు. రూ.8,200 కోట్ల వ్యయంతో నిర్మిస్తున్న బెంగళూరు-చెన్నై ఎక్స్ప్రెస్ వే ప్రాజెక్టులో భాగంగా బెంగళూరు-మైసూరు ఎక్స్ప్రెస్ వేను నిర్మించారు. బెంగళూరు, చెన్నై రెండు ప్రధాన నగరాల మధ్య కనెక్టివిటీని మెరుగుపరచడం, అలాగే ఈ ప్రాంతంలో ఆర్థిక వృద్ధిని పెంచడం ఈ ప్రాజెక్టు లక్ష్యం.

ఈ హైవే ప్రారంభోత్సవానికి ముందు మండ్యలో మెగా రోడ్ షో నిర్వహించిన ప్రధాని మోడీకి బీజేపీ కార్యకర్తలు, మద్దతుదారులు ఘనస్వాగతం పలికారు. ఈ రోడ్ షోకు సంబంధించిన వీడియోల్లో వైరల్ గా మారాయి. ఇందులో బీజేపీ కార్యకర్తలు, మద్దతుదారులపై ప్రధాని మోడీ పూలవర్షం కురిపించారు. ప్రధాని మోడీ ప్రయాణిస్తున్న కారు కూడా పసుపు రంగు పూల రేకులతో మునిగిపోయింది. 2 కిలో మీటర్ల రోడ్ షో చేపట్టిన ప్రధానికి ఘనస్వాగతం పలికేందుకు మండ్య వీధుల్లో వేలాది మంది క్యూ కట్టారు. ఎన్నికలు జరగనున్న కర్ణాటకలో ఆయన పర్యటించడం ఇది ఆరోసారి. ఏప్రిల్-మే నెలల్లో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి.

పచ్చని పల్లెలో... స్మశానానికి కులాల రంగు

(మొదటిపేజీ తరువాయి)

దళితుల ఇళ్ల మధ్య ఉన్న పురాతన శ్మశాన వాటికలోనే తమ వారు చనిపోతే అక్కడే అంత్యక్రియలు చేస్తామని ఎస్సీ వర్గం వారు అంత్యక్రియలు చేసిన చోట చెయ్యమని కుల వివక్షతో మొదలైన వాదన వివాదాస్పదంగా మారింది. దళిత వాడకు చెందిన వారు మాత్రం తమ ఇళ్లమధ్య కాకుండా అందరి కోసం ప్రభుత్వం ఏర్పాటు చేసిన వైకుంఠ దామంలో మాత్రమే కార్యక్రమాలు చేసుకుంటే బాగుంటుందని విజ్ఞప్తి చేస్తున్నా కొందరి స్వార్థ రాజకీయాల కోసం ఆడుతున్న నాటకంలో సమస్య మరింత జఠిలంగా మారింది. ఈ సమస్య పరిష్కారం కోసం గత పక్షం రోజులుగా దామరగిద్ద గ్రామంలో పోలీసు పహారా నడుస్తుంది. మరో పక్క ఓ బీసీ మహిళ చనిపోవడంతో దళితుల ఇళ్ల మధ్య ఉన్న స్మశాన వాటికలోనే అంత్యక్రియలు చేస్తామని పంతం పట్టుకున్న బీసీ వర్గం వారు ఎట్టలేలకు పోలీసు బందోబస్తు తో వాళ్ళు అనుకున్నట్లుగా అంత్యక్రియలు పూర్తయ్యాయి. ఇంత జరుగుతున్నా స్పందించాల్సిన స్థానిక అధికారులు, ఎమ్మెల్యే, జిల్లా కలెక్టర్ మాత్రం ఏమాత్రం పట్టించుకోని కారణంగా ఓ దళిత నాయకుడు న్యాయం జరగలేదని ఏకంగా చేవెళ్ళ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ముందు పెట్రోలు పోసుకుని ఆత్మహత్య యత్నం చేసిన సంఘటన చోటు చేసుకుంది. గ్రామంలో ఏర్పాటు చేసిన వైకుంఠ దామంలోనే గ్రామస్థులు అన్ని వర్గాల వారు దహన సంస్కారాలు చేసుకునేలా అధికారులు చర్యలు తీసుకుపోవాల్సిందిగా ఆదేశించారు చేవెళ్ళ ఎమ్మెల్యే కాలే యాదయ్య. అయినా అధికారులు మాత్రం ఇప్పటి వరకు గ్రామంలో సమస్య పరిష్కారానికి కృషి చేసిన దాఖలాలు కనిపించడంలేదు. ఓ పక్క ఇంకా పోలీస్ పహారలో దామరగిద్ద గ్రామం అట్టుడు కుతున్నా అధికారుల్లో మాత్రం ఎటువంటి చలనం లేదు. సెలవు రోజులున్నా అత్యవసర పరిస్థితుల్లో అధికారులు చర్యలు తీసుకోవాల్సిన అవసరముంది. కానీ ఏమీ పట్టనట్లుగా వ్యవహరిస్తున్న అధికారుల తీరుపై పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ప్రజల కోసం కాకుండా ఎవరి కనుసైగల్లో అధికారులు, పోలీసు యంత్రాంగం పనిచేస్తుందని సామాన్య ప్రజలు ప్రశ్నిస్తున్నారు. అంతేకాకుండా ప్రజల్లో అధికారుల పట్ల పాలకుల పట్ల ఉన్న విశ్వాసం, నమ్మకం సన్నగిల్లే ప్రమాదం కనిపిస్తుంది. ఇప్పటికే చేవెళ్ళ మండల దళిత సంఘాల నేతలు జరుగుతున్న పరిణామాలపై, చోద్యం చూస్తున్న అధికారులపై నేరుగా జిలా కలెక్టర్, పోలీస్ కమీషనర్ ను కలిసి ఫిర్యాదు చేసేందుకు కూడా సిద్ధమైనట్లు తెలిసింది.. ఇక నైనా అధికార యంత్రాంగం కళ్ళు తెరిచి దామరగిద్ద గ్రామాన్ని సందర్శించి కుల వివక్ష లేకుండా గ్రామంలో ఏర్పాటు చేసిన వైకుంఠ దామంలో నే అన్ని వర్గాల వారు అంత్యక్రియల కార్యక్రమాన్ని కొనసాగించేలా ఉత్తర్వులు జారీ చేస్తే తప్ప సమస్య పరిష్కారం కాదని పలువురు స్పష్టం చేస్తున్నారు. ఈ క్రమంలో చేవెళ్ళ ఎమ్మెల్యే కాలే యాదయ్య ఇచ్చిన ఆదేశాలను కూడా అధికారులు, ప్రజా ప్రతినిధులు తూచా తప్పకుండా పాటించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

పచ్చని పల్లెలో కుల చిచ్చు పెట్టిందెవరు..?

ఇన్నాళ్లు గ్రామంలో ఏ సమస్య వచ్చినా కులాల కతీతంగా సామరస్యంగా పరిష్కరించుకునే వాతావరణం ఉన్నా ఒక్కసారిగా స్మశాన వాటిక స్థలం ఎందుకు కుల రంగు పూసుకుని గ్రామం అట్టుడికేలా చేసింది. దీనికి ఎవరు ఆజ్యం నూరి పోశారు. ? ఏ రాజకీయ నాయకుల స్వార్థం కోసం ఇంకా దళిత బహుజనులు సామాజికంగా పోట్లాడాలి.. ఇరు వర్గాల మధ్య చిచ్చుపెట్టి పైశాచిక ఆనందాన్ని పొందే రాజకీయ నాయకులు స్వతహాగా ఏం సాధించారు. పచ్చని పల్లెలో మంచి వాతావరణాన్ని కులం పేరుతో మంట పెట్టి సామాన్య ప్రజల జీవితాలతో ఆడుకుంటున్న మీకు మానవత్వం ఉందా అని పలువురు ప్రశిస్తున్నారు. ఇకనైనా పాలకులు ప్రజా ప్రతినిధులు, అధికారులు కళ్ళు తెరిచి ప్రజా శ్రేయస్సు కోసం కృషి చేస్తూ.. కులరహిత సమాజం కోసం పాటు పడాల్సిన అవసరం ఎంతైనా ఉందని పేర్కొంటున్నారు.

ఈ విధంగా ఏర్పాటు చేసిన గోదాంలకు ఎలాంటి అనుమతులు లేకుండా చలామణీ అవుతున్నాయని.. అయినా కూడా అధికారులు ఏమాత్రం పట్టించుకోరని స్థానికులు మండిపడుతున్నారు. ఏలాంటి జాగ్రత్తలు పాటించని నిర్వాహకులు.. ప్రజల ప్రాణాలతో చలగాటం ఆడుతున్నారని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తునారు. ఘటన స్థలానికి చేరుకున్న నాలుగు ఫైర్ ఇంజిన్లతో మంటలను అదుపు చేస్తున్నారు. కట్టెలు పూర్తిగా ఎండి పొడవడంతో క్షణాల మీద మంటలు వ్యాపిస్తున్నాయి. నాలుగు ఫైర్ ఇంజిన్లతో ప్రయత్నిస్తోన్నా మంటలు అదుపులోకి రాలేదు. మంటలు అదుపు చేయడానికి స్థానికులు సైతం సహాయం చేస్తున్నారు. స్థానికులు తమ ఇండ్లలో నుండి నీళ్లు తెచ్చి మంటలు ఆర్పేందుకు ప్రయత్నం చేస్తున్నారు. దట్టమైన పొగ వ్యాపించడంతో స్థానికులు ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు.

కాంగ్రెస్‌కు...
మాజీ ముఖ్యమంత్రి రాజీనామా

(మొదటిపేజీ తరువాయి)

పార్టీకి రాజీనామా చేశారు. ఈమేరకు ఆయన పార్టీ అధ్యక్షుడికి రాజీనామా లేఖ పంపారు. 'ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ ప్రాథమిక సభ్యత్వం నుంచి నా రాజీనామాను అంగీకరించాల్సిందిగా మనవి చేసుకుంటున్నాను' అంటూ ఆయన లేఖలో పేర్కొన్నారు. అంతే.. అంతకుమించి ఆ లేఖలో ఇంకేం రాయలేదు. తాను కాంగ్రెస్‌ని వీడడానికి గల కారణాల్ని సైతం వెల్లడించలేదు. ఇప్పుడు ఆయన పాదాలు ఎటువైపు? అనే విషయంపై చర్చలు జరుగుతున్నాయి. రాజకీయ వర్గాల్లో కిరణ్‌కుమార్ రెడ్డి బీజేపీలో చేరుతారని జోరుగా ప్రచారం జరుగుతోంది. ఇప్పటికే ఆయన ఆ పార్టీ నేతలతో సంప్రదింపులు జరిపినట్టు కూడా వార్తలొచ్చాయి. దీనికితోడు.. ఏపీ బీజేపీ చీఫ్ సోము వీర్రాజు ఇటీవల కిరణ్‌కుమార్ రెడ్డిపై ప్రశంసలు కురిపించడం, ఆయన బీజేపీలో చేరుతారన్న వార్తలకు మరింత బలం చేకూరుస్తున్నాయి. ఇంతకీ సోము వీర్రాజు ఏం మాట్లాడారంటే.. "కిరణ్ కుమార్ ఎంతో చురుకైన నాయకుడు. ఆయన పార్టీలోకి వస్తే, మేము సముచిత ప్రాధాన్యం కల్పిస్తాం. కిరణ్ వంటి నేత వస్తే, ఏపీలో బీజేపీ మరింత బలోపేతం అవుతుంది" అంటూ చెప్పుకొచ్చారు. అయితే.. కిరణ్‌కుమార్ రెడ్డి మాత్రం ఏ పార్టీలో చేరుతున్నారనే విషయంపై ఇంతవరకు ఎలాంటి ప్రకటన చేయలేదు. కాగా.. 2014 వరకు యాక్టివ్‌గా ఉన్న ఆయన, ఆ తర్వాత తెరమరుగయ్యారు. ఇటీవల బాలకృష్ణ అన్ స్టాపబుల్ షోలో మెరిసిన ఆయన.. అక్కడ కొన్ని రాజకీయ పరమైన అంశాలను ప్రస్తావించారు. ఆ వెంటనే మళ్లీ సైలెంట్ అయిపోయారు. ఇప్పుడు మళ్లీ సడెన్‌గా తెరమీదకి వచ్చి, కాంగ్రెస్‌కి రాజీనామా చేయడం చర్చనీయాంశంగా మారింది.

సీఎం కేసీఆర్ దంపతులకు అస్వస్థత

(మొదటిపేజీ తరువాయి)

మాత్రమే వెళ్తుంటారు. అయితే ఏఐజీకి ఎందుకొచ్చారన్నదీ చర్చనీయాంశంగా మారింది. కేసీఆర్ సతీమణి శోభ కూడా అస్వస్థతకు గురయ్యారు. ఆదివారం మధ్యాహ్నం స్వల్ప అస్వస్థతకు గురవ్వగా శోభాను గచ్చిబౌలిలోని ఏఐజీ ఆస్పత్రికి తరలించారు. శోభా వెంట కేసీఆర్ కూడా ఆస్పత్రికి వెళ్లారు. ప్రస్తుతం ఆమెకు వైద్యులు చికిత్స అందిస్తున్నారు. తన తల్లిని చూడటానికి బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ఆస్పత్రికి వెళ్లారు. అమ్మ ఆరోగ్యంపై డాక్టర్లను అడిగి కవిత వివరాలు తెలుసుకున్నారు. అనంతరం ఆస్పత్రి నుంచి నేరుగా మీడియాతో మాట్లాడకుండానే బంజారాహిల్స్‌లోని తన నివాసానికి కవిత వెళ్లిపోయారు. అయితే.. శోభను ఆస్పత్రికి తీసుకెళ్లిన తర్వాత కేసీఆర్ కూడా వైద్య పరీక్షలు చేయించుకున్నారని వార్తలు కూడా వస్తున్నాయి. మరోవైపు.. కేసీఆర్ అస్వస్థతకు గురవ్వడంతో ఏఐజీ ఆస్పత్రికి తరించారు. కేసీఆర్ దంపతులు ఏఐజీ ఆసుపత్రికి వెళ్లడంపై ఏఐజీ ఆసుపత్రి వైద్యులు స్పందించారు. సీఎం కేసీఆర్ కడుపునొప్పితో ఆసుపత్రికి వచ్చారని వెల్లడించారు. ఈ మేరకు హెల్త్ బులెటిన్ విడుదల చేశారు. ఆయనకు పొత్తికడుపులో అసౌకర్యం ఏర్పడిందని తెలిపారు. సీఎం కేసీఆర్ కు ఏఐజీ చైర్మన్ డాక్టర్ నాగేశ్వర్ రెడ్డి నేతృత్వంలో వైద్య పరీక్షలు నిర్వహించినట్టు పేర్కొన్నారు. ఎండోస్కోపీ, సీటీ స్కాన్ పరీక్షలు నిర్వహించామని తెలిపారు. సీఎం కేసీఆర్ కు పొత్తికడుపులో అల్సర్ ఉన్నట్టు గుర్తించామని వైద్యులు వెల్లడించారు. మిగతా వైద్య పరీక్షల ఫలితాలు సాధారణంగానే వచ్చాయని వివరించారు.

టీఎస్‌పీఎస్సీలో 'హానీట్రాప్'..
ప్రశ్నాపత్రం లీక్

(మొదటిపేజీ తరువాయి)

గుర్తించారు. తెలంగాణ పబ్లిక్ సర్వీసెస్ సెక్రటరీ పీఏ ప్రవీణ్ తో ఓ యువతి సన్నిహితంగా ఉంటున్న విషయాన్ని పోలీసులు గుర్తించారు.ఈ యువతి కోసం ప్రవీణ్ ఈ పేపర్ ను బయటకు పంపినట్టుగా పోలీసులు తమ దర్యాప్తులో గుర్తించారు. ఈ నెల 12న తెలంగాణ టౌన్ ప్లానింగ్ ఓవర్సీస్ పరీక్షలు, ఈ నెల 15, 16 తేదీల్లో వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ పోస్టులకు నియామకానికి సంబంధించి పరీక్షలు నిర్వహించాలని తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ నోటిఫికేషన్ జారీ చేసింది. తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ లో సెక్రటరీకి పీఏగా ఉన్న ప్రవీణ్ అనే వ్యక్తి తో యువతి కొంతకాలంగా సన్నిహితంగా ఉంటుంది. కొన్ని రోజులుగా టీఎస్‌పీఎస్సీ కార్యాలయానికి వస్తూ ప్రవీణ్ తో ఆమె సన్నిహితంగా ఉంటుందని పోలీసులు గుర్తించారు. ఇవాళ జరగాల్సిన టౌన్ ప్లానింగ్ ఓవర్సీస్ పరీక్షకు సంబంధించిన ప్రశ్నాపత్రాన్ని ఇవ్వాలని ఆ యువతి ప్రవీణ్ ను కోరింది. ఆమె కోరిక మేరకు ప్రవీణ్ ఈ ప్రశ్నాపత్రాన్ని చేరవేసినట్టుగా గుర్తించారు. అత్యంత రహస్యమైన సమాచారం భద్రపర్చే కంప్యూటర్ కు చెందిన డిజిటల్ కీని ప్రవీణ్ సంపాదించి ఈ ప్రశ్నాపత్రాన్ని యువతికి చేరవేసినట్టుగా పోలీసులులు గుర్తించారని ప్రముఖ తెలుగు న్యూస్ చానెల్ ఎన్టీవీ కథనం ప్రసారం చేసింది. డిజిటల్ కీ ఉన్న అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించారా అనే విషయమై కూడా పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. టౌన్ ప్లానింగ్ ఓవర్సీస్ ప్రశ్నాపత్రం యువతికి చేరిన కొద్ది గంటల్లోనే ఓ యువకుడు ఈ విషయమై బేగంపేట పోలీసులకు సమాచారం ఇచ్చారు. పోలీసుల సమాచారం ఆధారంగా తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ అధికారులు విచారణ జరిపారు. ప్రశ్నాపత్రం బయటకు వచ్చినందున ఇవాళ జరగాల్సిన పరీక్షతో పాటు ఈ నెల 15, 16 తేదీల్లో జరగాల్సిన వెటర్నరీ సిస్టెంట్ సర్జన్ నియామాకాల పరీక్షలను రద్దు చేశారు.ఈ మేరకు అభ్యర్థులకు సమాచారం పంపారు.

టౌన్ ప్లానింగ్ ఓవర్సీస్ పరీక్షలకు సంబంధించి గత ఏడాది సెప్టెంబర్ మాసంలో తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ నోటిఫికేషన్ జారీ చేసింది. 175 పోస్టులకు నియామకం కోసం పరీక్ష నిర్వహించనున్నారు. 185 వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ల నియామకం కోసం గత ఏడాది నోటిఫికేషన్ జారీ చేశారు.టీఎస్‌పీఎస్సీ ప్రశ్నాపత్రం లీకేజీ కేసులో ఏడుగురిని పోలీసులు అదులపులోకి తీసుకుని ప్రశ్నిస్తున్నారని ఈ కథనం తెలిపింది.

అన్నారు. వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ రాష్ట్రంతో పాటు దేశంలో అధికారంలోకి వస్తుందన్నారు. గాంధీ నగర్ సర్పంచ్ శంకర్, తదితరులు పాల్గొన్నారు.

పాడేరులో వైసీపీ ఆవిర్భావ దినోత్సవం

పాడేరు, మార్చి 12 (యదార్థవాది): యువజన శ్రామిక రైతు కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం వేడుకలు పాడేరు శాసన సభ్యురాలు కొత్త గుల్ల భాగ్యలక్ష్మి ఇంటి వద్ద ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి పార్టీ పరిశీలకులు చొక్కాకుల వెంకటరమణ, దీపిక అతిథిగా పాల్గొని రాష్ట్ర అభివృద్ధిలో ముందుకు నడపడానికి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. పార్టీ ఆవిర్భవించి 13ఏళ్లు పూర్తి చేసుకోవడంతో సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమానికి ఏపీ రాష్ట్ర ట్రైకార్ చైర్మన్ శతక బుల్లిబాబు పాల్గొన్నారు. ముందుగా దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి చిత్రపటానికి పూలమాల వేస్తూ ఘన నివాళులు అర్పించారు. అనంతరం ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ట్రైకర్ చైర్మన్ శతక బుల్లి బాబు మాట్లాడుతూ రాష్ట్రంలో నేనున్నానంటూ ధైర్యాన్నిచ్చి కేవలం భరోసాని కల్పించేది వైయస్సార్ కాంగ్రెస్ పార్టీనే అన్నారు. సమగ్ర అభివృద్ధి దిశగా నడిపించే నాయకుడు ప్రియతమ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి మాత్రమేనని కొనియాడారు. నేటితో యువజన శ్రామిక రైతు కాంగ్రెస్ పార్టీ13 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా అందరికీ శుభాకాంక్షలు తెలియజేస్తూ కేక్ కట్ చేసి ఘనంగా వేడుకలు జరిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మెడికల్ కౌన్సిల్ మెంబర్ నర్సింగరావు ఎస్ టి సెల్ జోనల్ ఇన్చార్జి విశ్వపాడేరు మండల మాజీ ఎంపీపీ వెంకటరమణ, మాజీ మండల అధ్యక్షులు సింహాచలంతో పాటు ఎంపీటీసీలు సర్పంచులు పార్టీ సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

భీమ్ దీక్ష గోడ పత్రిక విడుదల

శంకర్ పల్లి, మార్చి 12 (యదార్థవాది): చలో పరిగి భీమ్ దీక్షలో భాగంగా మార్చి 15 నుండి ఏప్రిల్ 14 వరకు పవిత్ర మాసంగా మహనీయుల జయంతుల సందర్భంగా మహనీయుల ఆశ్యాలను ప్రతి గడపకు తెలియజేయాలని గత పది సంవత్సరాలుగా స్వేరోస్ నెట్వర్క్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నటువంటి భీమ్ దీక్షల కార్యక్రమాలకు ప్రతి ఒక్కరూ సిద్ధం కావాలని ఆదివారం శంకర్పల్లి మండల అంబేద్కర్ యువజన సంఘం సీనియర్ ఉపాధ్యక్షులు బండారి బాలకిషన్, అంబేద్కర్ సంఘం నాయకులు రామచందర్, రాములు, ప్రధాన కార్యదర్శి మల్లెపూల శంకర్, రజక సంఘం రంగారెడ్డి జిల్లా వైస్ ప్రెసిడెంట్ చాకలి మల్లేశం, బిసి ఐక్యవేదిక సంఘం నాయకులు బచ్చ గొల్ల శ్రీశైలం, ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు శనగళ్ల నర్సింలు, శంకర్పల్లి మున్సిపాలిటీ బిఎస్పి అధ్యక్షులు ఆసిగళ్ల నాగేష్ బాబు, మండల ఎంఆర్పి ఇన్చార్జ్ కాడిగళ్ల ప్రవీణ్ కుమార్, మండల ఎంఆర్పిఎస్ అధ్యక్షులు ఆశగల్ల గంగయ్య, ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర నాయకులు ఆశీర్వాదం, జంగయ్య, కుశల్,లక్ష్మయ్య, శ్రీను, ఆల్ ఇండియా అంబేద్కర్ సంఘాల ప్రధాన కార్యదర్శి తొండ యాదయ్య శ్రీనివాస్ కోరారు,ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ కార్యక్రమంలో వేలాదిగా పరిగి సభకు తరలి వెళ్లాలని కులమత లింగవరన భేదాలు లేకుండా ప్రతి ఒక్కరు భీమ్ దీక్ష తీసుకోవచ్చునని ఈ భీమ్ దీక్ష జ్ఞానం కోసమేనని వేసే ప్రతి అడుగులో మహానీయులు మహనీయుల ఆలోచనలను ఆచరణ రూపంగా మార్చడానికి మాత్రమే భీమ్ దీక్షలని ప్రతి ఒక్కరు కుటుంబ సమేతంగా ఈ కార్యక్రమానికి హాజరై మహనీయుల ఆలోచనలు ఆకలింపు చేసుకోవాల్సిందిగా, కోరుతూ శంకర్పల్లి అంబేద్కర్ భవన్ లో భీమ్ దీక్ష గోడ పత్రికను విడుదల చేసినారు

బాధిత కుటుంబాన్ని పరామర్శించిన టీడీపీ

పెబ్బేరు, మార్చి 12 (యదార్థవాది): ఇటీవల పెబ్బేరు మండలం చెలిమిళ్ల గ్రామానికి చెందిన టీడీపీ కార్యకర్త గోపి వెంకటయ్య కుమారుడు మృతి చెందగా మండల టీడీపీ నాయకులు బాధిత కుటుంబాన్ని పరామర్శించారు.ఆదివారం వారి ఇంటికి వెళ్లి ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.కుటుంబ సభ్యులకు 5వేల ఆర్థిక సాయాన్ని అందజేశారు.ఈ సందర్భంగా పార్టీ అన్ని విధాలా అండగా ఉంటుందని, అధైర్య పడవద్దని టీడీపీ నేతలు భరోసా ఇచ్చారు.కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు రాజశేఖర్, మండల అధ్యక్షుడు గోల్డ్ బాలస్వామి, శ్రీ రంగాపురం మండల అధ్యక్షుడు మాధవరెడ్డి, నాయకులు సీతా రామన్ గౌడ్,కురుమూర్తి, కురుమూర్తి నాయుడు, వడ్డే తిరుపతయ్య, బైండ్ల బాలపిరు,వెంకటేష్, అఖిల్,ఆంజనేయులు,రాజు,నవీన్ తదితరులు పాల్గొన్నారు.

బాధితులను పరామర్శించిన విజయభాయి

మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్యానల్ వైరా అభ్యర్థి భానోతు విజయ భాయి

కారేపల్లి, మార్చి 12 (యదార్థవాది): కారేపల్లి మండల కేంద్రంతో పాటు పలు గ్రామాల్లో ఆదివారం మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్యానల్ వైరా అభ్యర్థి భానోతు విజయ భాయి విస్తృతంగా పర్యటించారు. మండల పరిధిలోని మధారం సర్పంచ్ అజ్మీరా నరేష్ నాయక్ సోదరుడు యంగేజ్మెంట్ కార్యక్రమంలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు.కారేపల్లి గ్రామంలోకందుకూరి గురప్ప గుండెపోటుతో మృతిచెందడంతోవారికుటుంబసభ్యులను పరామర్శించి, ఆర్థిక సహాయం చేశారు. బీసీ కాలనీలో వృద్ధుడు వెంకన్న అనారోగ్యంతోమరణించడంతోఅతనికుటుంబసభ్యులను పరామర్శించి ఆర్థిక సహాయం చేశారు.గాదేపాడులో సట్టి నాగేశ్వరావు కూతురు వివాహనికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. సంతోష్ అనే యువకుడికి రెండుసంవత్సారాల క్రితం యాక్సిడెంట్స్ కావడంతో అనారోగ్యంతో బాధపడుతుంటే అతన్ని పరామర్శించి ఆర్థిక సహాయం చేశారు. ఈ కార్యక్రమంలోవిజయ భాయి వెంట పొంగులేటి అనుచర వర్గం ఇమ్మడి తిరుపతిరావు, మల్లెల నాగేశ్వరావు, మండల కో ఆప్షన్ సభ్యులు ఎండీ హనీఫ్, మజీద్ పాషా (షేరు), దాచేపల్లి శ్రీనివాస్ రెడ్డి, వార్డ్ మెంబర్ టంటం వెంకన్న తదితరులు పాల్గొన్నారు.



శ్రీనివాసరావు ముదిరాజ్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో అధ్యక్షుడు చింతల నీలకంఠం ముదిరాజ్, సభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలు తీర్మానాలు చేశారు. రాష్ట్రంలోని ముదిరాజులను బిసి-డి నుంచి బిసి-ఏ గ్రూప్ లోకి మార్చాలి. మత్స్య సహకార సంఘంలో ఎస్సీ ఎస్టీ మైనార్టీ కులస్తులను, ఇతర కులస్తులను సంఘం నుంచి తొలగించాలి. ముదిరాజ్, బెస్త,గుళ్ళ మొదలగు కులాలకు మాత్రం అవకాశం కల్పించాలి. ముదిరాజ్ మత్స్య సహకార సంఘాలకు ఫిషర్ మెన్ ప్రొటెక్షన్ చట్టాలను ఏర్పాటు చేసి నాన్ బేయిలబుల్ కేసుల ద్వారా ముదిరాజులకు రక్షణ కల్పించాలి. మత్స్య సహకార సంఘం సభ్యులకు సహజ మరణాలకు ఐదు లక్షల రూపాయల నష్టపరిహారం చెల్లించాలి. మత్స్యకారులను మత్స్య కార్మికులుగా గుర్తించి వీరికి ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలి. 18 సంవత్సరాలు నిండిన ప్రతి ముదిరాజ్ యువకుడికి మత్స్య సహకార సంగంలో సభ్యుత్వం కల్పించాలి.52 లక్షల జనాభా కలిగిన ముదిరాజులను జనాభాకి అనుగుణంగా చట్టసభల్లో సీట్లను కేటాయించాలి. 1000 కోట్లతో ముదిరాజ్ కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి. ప్రింట్ మీడియా,ఎలక్ట్రానిక్ మీడియా, యూట్యూబ్ ఛానల్ విలేకరులకు కూడా అక్రిటేషన్ కార్డులు ఇవ్వాలి.ప్రింట్ మీడియా, ఎలక్ట్రానిక్ మీడియాలో పనిచేసే జర్నలిస్టు మిత్రులకు సెల్ఫ్ ఎంప్లాయిమెంట్ కింద ఫోటో కెమెరా, వీడియో కెమెరా, లా ఫాస్ట్ డెస్క్ టాప్ మినీ స్టూడియో నిమిత్తం సబ్సిడీతో కూడిన రుణాన్ని ప్రభుత్వం అందజేయాలి. సహజ మరణం లేదా అసహజ మరణంతో మరణించిన జర్నలిస్టు మిత్రులకు ఐదు లక్షల రూపాయలు ఎక్స్రేషియా కింద ప్రభుత్వం అందజేసి ఆ కుటుంబాన్ని ఆదుకోవాలి. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వంతో మాట్లాడి రైల్వే పాసులను పునరుద్ధరించాలి. ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా యూట్యూబ్ ఛానల్ విలేకరులపై దాడి చేసిన వారిపై నాన్ బెయిలబుల్ కేసులు నమోదు చేయాలని తీర్మానాలు చేశారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ జర్నలిస్టుల సంఘం సభ్యులు ఉపాధ్యక్షుడు గోనెల కుమారస్వామి ముదిరాజ్, కనగంటి భూమయ్య, సతీష్ ముదిరాజ్, సుగ్రీవుడు ముదిరాజ్, గడ్డమీది శ్రీశైలం ముదిరాజ్, ఐక్కని పాండురంగం, కోట్ల పుష్పలత ముదిరాజ్, రాణి ముదిరాజ్, బండి కృష్ణ, సత్యం, సురేందర్, అబ్బులు, యాదగిరి, దస్తయ్య, సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు.

గురజవోలు దళితుల భూములను.. అడంగల్ లో నమోదు చేయాలి

నాడెండ్ల, మార్చి 12 (యదార్థవాది): గురజావోలు గ్రామంలోని దళితులు తరతరాలుగా సాగు చేసుకుంటున్న భూములను అడంగల్ లో నమోదు చేసి, డికె పట్టాలు ఇవ్వాలని వ్యవసాయ కార్మిక సంఘం పల్నాడు జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు కారుచోల రోశయ్య, అనుముల లక్ష్మీశ్వర రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లబ్ధిదారుల స్వాధీనంలో ఉండి అనుభవిస్తున్న భూములను ఆదివారం సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సర్వే నంబర్ 296 ఏ లో సుమారుగా 160 ఎకరాల సాగు భూమి ఉన్నదని, ఇందులో సుమారు 20 ఎకరాలు మంచినీటి చెరువు కింద విడగొట్టారని, మిగిలిన 140 ఎకరాల భూమిని గ్రామంలోని భూమిలేని పేదలు, దళితులు తరతరాలుగా సాగు చేసుకుంటున్నారని ఆయన తెలిపారు. గతంలో గ్రామంలోని అధికార, ప్రతిపక్షాలకు చెందిన పెత్తందారులు ఈ భూముల్లోని మట్టిని కాజేయాలని నీరు చెట్టు పేరుతో త్రవ్వకాలు జరపాలని ప్రయత్నించారని, ఆనాడు వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో పేదలంతా ఐక్యమై అడ్డుకోవడం జరిగిందని, ఇప్పుడు కూడా పెత్తందారులు వర్షపు నీరు పోకుండా కర కట్టలు పోసి దళితుల భూములను ముంపుకు గురిచేయాలని కుట్ర చేస్తున్నారని వారు ఆరోపించారు. ఈ భూముల ఆధారంగానే 140 కుటుంబాలు జీవిస్తున్నాయని, వీరి భూములకు చట్టబద్ధమైన రక్షణ కల్పించాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ భూముల్లో ప్రతి సంవత్సరం ఖరీఫ్ లో వరి పంట సాగు చేస్తున్నారని, దాల్వాలో పెసర,కంది,తదితర పైర్లు పండిస్తున్నారని వారు తెలిపారు.తక్షణం పైరవారి లెక్కలు, అడంగల్ లో వరి పంట సాగు నమోదు చేయాలని,పైరవారి లెక్కలో లబ్ధిదారుల పేర్లను అనుభవదారులుగా నమోదు చేయాలని వారు రెవెన్యూ అధికారులను కోరారు. రీ సర్వే సందర్భంగా ఈ భూములను వ్యవసాయ సాగు భూములుగా పరిగణించి సర్వే సబ్ డివిజన్ చేసి, లబ్ధిదారులకు ఎవరి భూమికి వారికి డీకే పట్టాలు ఇవ్వాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అసైన్మెంట్ భూముల రక్షణకు, డీకే పట్టాల సాధనకు లక్కీ పోగు పెద్దబ్బాయి, గొర్రెపాటి ప్రకాశ రావు అధ్యక్ష కార్యదర్శులుగా మరో 9 మందితో భూ పోరాట కమిటీని ఎన్నుకోవడం జరిగింది. కార్యక్రమంలో రావినూతల పుల్లయ్య, ఎర్ర మస్తానయ్య, కే.గాలేసు, రావినూతల దానేలు, జోజి, పెదమస్తానయ్య, కొండవీటి వెంకయ్య, దావల మస్తాన్రావు, కొండవీటి ప్రభుదాసు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ ఇచ్చిన హామీలను మరువదు

- వరంగల్ రైతు డిక్లరేషన్ ను ప్రతి గ్రామంలోకి తీసుకెళ్లాలి.
- కార్యకర్తలు అధైర్య పడొద్దు వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమే

కురవి, మార్చి 12 (యదార్థవాది): వరంగల్ సభలో వెల్లడించిన రైతు డిక్లరేషన్ పథకాలను గ్రామ గ్రామాన ప్రజల వద్దకు తీసుకెళ్లాలని కాంగ్రెస్ పార్టీ డోర్నకల్ నియోజకవర్గ కోఆర్డినేటర్ మాలోతు నెహ్రూ నాయక్ ప్రకటించారు. ఆదివారం ఆయన స్వగ్రామంలో ఏర్పాటు చేసిన ముఖ్య కార్యకర్తల సమీక్ష సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పిసిసి అధ్యక్షులు రేవంత్ రెడ్డి నిర్వహించిన హాథ్ సే హాథ్ జోడోయాత్ర కొనసాగింపు చేయాలని కార్యకర్తలు నియోజకవర్గ వ్యాప్తంగా ప్రతి గ్రామంలో పర్యటించి రాహుల్ గాంధీ వరంగల్ సభలో వెల్లడించిన రైతులకు ఇచ్చిన హామీలను తీసుకువెళ్లాలని ఆయన అన్నారు. నియోజకవర్గ వ్యాప్తంగా గ్రామ కమిటీ ఏర్పాటులో విషయమై సమీక్షించారు కార్యకర్తలు ఎవరు అధైర్య పడద్దని వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వం అని ధీమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను ఏనాడు మరువలేదని టిఆర్ఎస్ ప్రభుత్వం చేసే ఆరోపణలను తీవ్రంగా తిప్పి కొట్టాలని సూచించారు. కాంగ్రెస్ కార్యకర్తలు అందరూ కష్టపడి పని చేయాలని అందరికీ అండగా ఉంటానని హామీని ఇచ్చారు. కార్యక్రమంలో ఎస్టీ సెల్ నాయకులు లాలు నాయక్, వార్డ్ కౌన్సిలర్ శీలం శ్రీను, అంబపాలెం ఎంపీటీసీ నాగేశ్వరరావు, సీనియర్ నాయకులు బికన నాయక్, డోర్నకల్ మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ అనంతల ఉపేందర్ గౌడ్, మున్సిపల్ పరిరక్షణ ఇంచార్జ్ హరికృష్ణ,మాజీ జిల్లా ఎస్టీ సెల్ కార్యదర్శి బానోతు శ్రీను,దుబ్బ తండా గ్రామ అధ్యక్షుడు ఇశ్లవత్ అనిల్, కాస్నా తండా గ్రామ అధ్యక్షుడు బానోతు పకీర, టేకుల తండా గ్రామ అధ్యక్షుడు భావసింఘ్, చంప్ల తండా గ్రామ అధ్యక్షుడు హనుమంతు, బూరుగుపాడు గ్రామ అధ్యక్షుడు నందిగామ రామ్ రెడ్డి, దానియ తండా అధ్యక్షులు కళ్యాణ్, సంకిస గ్రామ అధ్యక్షుడు గండు పవన్, నాయకులు ప్రవీణ్, కోడిగుడ్ల శంకర్, మాలోతు భీంజి,ఇస్లావత్ శ్రీను, ఇస్లావత్ రాంబాబు, ఇస్లావత్ నందు,మోతిలాల్,రాజేష్,మహేష్, బానోతు మన్సింగ్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

జాతీయ హాకీ పోటీలకు బాలికల ఎంపిక

పెబ్బేరు, మార్చ్ 12 (యదార్థవాది) వనపర్తి పట్టణ స్థానిక బాల క్రిష్టయ్య క్రీడా ప్రాంగణంలో నిర్వహించినటువంటి జూనియర్స్ జాతీయ స్థాయికి సెలక్షన్స్ కు తెలంగాణ రాష్ట్రం నుంచి హాకీ క్రీడాకారులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.ఈ సందర్భంగా వనపర్తి జిల్లా హాకీ కార్యదర్శి బొలమౌని కుమార్ మాట్లాడుతూ వనపర్తి పట్టణంలో జోనల్ స్థాయిలో నిర్వహించే హాకీ సెలక్షన్స్ కు ప్రాతినిధ్యం వహించడం వనపర్తి జిల్లాకు గర్వకారణం అన్నారు. దేశంలో హాకీ ఇండియా మొట్ట మొదటిసారిగా జోనల్ టోర్నమెంట్స్ నిర్వహించడం నిన్న బాలురు ఆదివారం బాలికల హాకీ సెలక్షన్స్ నిర్వహించుకున్నాము. జోనల్ సెలక్షన్స్కి ముఖ్యఅతిథిగా ఏఎస్పీ షాకీర్ హుస్సేన్, జిల్లా హాకీ అధ్యక్షుడు పలుస రమేష్ గౌడ్,హాకీ మహబూబ్ నగర్ జిల్లా సెక్రెటరీ గోటూరు శ్రీనివాస్ గౌడ్,భాస్కర్ రెడ్డి క్రీడాకారుల పరిచయ కార్యక్రమంలో పాల్గొన్నారు.తెలంగాణ రాష్ట్రం నుంచి వివిధ జిల్లాల క్రీడాకారనీలను జాతీయ స్థాయికి ఎంపిక చేసినట్లు తెలిపారు.ఈ సెలక్షన్ కమిటీలో ఇండియన్ హాకీ ప్లేయర్ నందనూరి ముఖేష్ కుమార్ దగ్గరుండి పాల్గొనడం జరిగింది.వీరందరూ అండర్ 19 కూడా తమిళనాడు రాష్ట్రంలో నిర్వహించే జాతీయ స్థాయికి టోర్నమెంట్లో పాల్గొంటారని తెలిపారు.ఈ కార్యక్రమంలో వనపర్తి జిల్లా హాకీ అసోసియేషన్ సభ్యులు దయానంద్,రమేష్, వహీద్,జిల్లా హాకీ అకాడమీ కోచ్ జావిద్ వ్యాయామ ఉపాధ్యాయుని సుజాత కోచ్ మేనేజర్లు పాల్గొన్నారు.

టీడబ్ల్యూజెఎఫ్ సహ కార్యదర్శిగా గోపాల్

రాజేంద్రనగర్, మార్చి 12 (యదార్థవాది): తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ రాజేంద్రనగర్ నియోజకవర్గం సహ కార్యదర్శిగా అలమనేటి గోపాల్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్టు తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ నియోజకవర్గ అధ్యక్షులు కలాల్ సుదర్శన్ గౌడ్ ప్రధానకార్యదర్శి నర్సింలు ప్రకటించారు. ఈ మేరకు నియోజకవర్గ అధ్యక్షులు సుదర్శన్ గౌడ్ మాట్లాడుతూ జర్నలిస్టుల సమస్యలపై నిరంతరం యూనియన్ తరపున పోరాడడానికి సంసిద్ధంగా ఉండాలని తెలిపారు.అర్హులైన ప్రతి జర్నలిస్టుకు ఇడ్ల స్థలాలను ప్రభుత్వం ఇచ్చేవరకు అందరూ సంసిద్ధంగా ఉండి పోరాటానికి సిద్ధంగా ఉండాలన్నారు. సహ కార్యదర్శి అలమనేటి గోపాల్ మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి నియోజకవర్గ సహ కార్యదర్శిగా నియమించినందుకు నియోజకవర్గ కార్యవర్గానికి సభ్యులందరికీ ధన్యవాదాలు తెలిపారు.అలాగే జర్నలిస్టుల సమస్యల కోసం నిరంతరం యూనియన్ ఇచ్చిన ఆదేశాలను అనుసరిస్తూ పోరాటానికి సిద్ధంగా ఉంటానని అన్నారు. ఈ కార్యక్రమంలో టిడబ్ల్యూజేఎఫ్ జాతీయ కార్యవర్గ సభ్యులు దేవేందర్ ఉపాధ్యక్షులు ఎం.శ్రీనివాస్ బిక్షపతి ప్రధాన కార్యదర్శి నర్సింలు సహ కార్యదర్శి మాదవచారి కోశాధికారి భాను తదితరులు పాల్గొన్నారు.

విజయనగరం, మార్చి 12 (యదార్థవాది): గ్రాడ్యుయేట్ వాటర్లంతా ఎమ్మెల్సీ ఎన్నికల్లో తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ కోరారు. సోమవారం ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం నాలుగు గంటల వరకు ఎన్నిక జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. ఆర్డిఓ కార్యాలయంలో ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్ సెంటర్‌ను కలెక్టర్ సూర్యకుమారి ఆదివారం సందర్శించారు. అనంతరం కలెక్టరేట్ కంట్రోల్ రూమ్ నుంచి జిల్లా వ్యాప్తంగా ఎన్నికల ఏర్పాట్లను కలెక్టర్ పర్యవేక్షించారు. విజయనగరం తో పాటు చీపురుపల్లి బొబ్బిలి డివిజనల్ కేంద్రాల్లో కూడా సెంటర్లను ఏర్పాటు చేశారు.ఈ కేంద్రాల వద్ద పోలింగ్ సిబ్బందికి ఎన్నికల సామాగ్రిని బ్యాలెట్ బాక్స్ లను బ్యాలెట్ పత్రాలను అందజేశారు. వారికి కేటాయించిన పోలింగ్ కేంద్రాలకు సిబ్బంది సామాగ్రి తీసుకొని తరలి వెళ్లారు. వీరిని పోలింగ్ కేంద్రాలకు తరలించడానికి ప్రత్యేకంగా 15 ఆర్టిసి బస్సులను జిల్లా యంత్రాంగం ఏర్పాటు చేసింది. డి ఆర్ ఓ ఎం. గణపతి రావు ఆర్డిఓ ఎంవి సూర్యకుమారి డిస్ట్రిబ్యూషన్ సెంటర్ నుంచి ఏర్పాట్లు పర్యవేక్షించారు.

కరాటే విద్యార్థులకు బహుమతుల ప్రధానం

మనోహరాబాద్, మార్చి 12 (యదార్థవాది): సన్ షేన్ చోటకాన్ కరాటే క్లబ్ మాస్టార్ నత్తి మల్లేష్ ముదిరాజ్, గ్రాండ్ మాస్టర్ నర్సింగరావు ముదిరాజ్ ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన వివిధ రకాల కరాటే పోటీలకు పాల్గొన్న క్రీడాకారులకు బహుమతులు ప్రధానం చేశారు. ఇందులో ముఖ్య అతిథిగా మనోహరాబాద్ సర్పంచ్ చిట్యూల మహిపాల్ రెడ్డి, సర్పంచ్ల ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షులు కాళ్లకల్ సర్పంచ్ నత్తి మల్లేష్ ముదిరాజ్, మనోహరాబాద్ ఎస్ఐ. సందీప్ రెడ్డి, సన్ స్టైన్ చోటకాన్ చైర్మన్ లబ్ది పేర్ల శ్రీనివాస్ గౌడ్, కరాటే లో పాల్గొన్నారు. చిన్నారులు చేసిన విన్యాసాలను చూసి అభినందించారు. అనంతరం నలుగురికి బ్లాక్ బెల్టులు, 80 మందికి వివిధ రకాల బెల్టులతో పాటు సర్టిఫికెట్‌లను అందజేశారు.ఈ కార్యక్రమంలో మాస్టార్లు ఇస్తారి లక్ష్మణ్ ముదిరాజ్ వీరబోయిన నరేష్ మహేష్ ముదిరాజ్ ఉట్ల నాగరాజు ముదిరాజ్ నేటికుంట సందీప్, అసిఫ్ సురేందర్ యాదవ్ శ్రీకాంత్, సుధాకర్, నాయకులు నర్సింహా చారి, పెద్దింటి చంద్రయ్య, ఎర్రలి వెంకటేష్, మద్దూరి నాగరాజు గౌడ్, నరేందర్ రెడ్డి, గులామ్, ప్రేమ్, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

రహదారి మధ్యలో.. విద్యుత్ స్తంభం తొలగింపు

రాజేంద్రనగర్, మార్చి 12(యదార్థవాది) : రహదారి మధ్యలో ఉన్న విద్యుత్ స్తంభం వల్ల నిత్యం ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయని బుద్వేల్ బిఆర్ఎస్ పార్టీ యువ నాయకుడు మజ్జిగ నరేష్ యాదవ్ అధికారుల దృష్టికి తీసుకెళ్లి విద్యుత్ స్తంభాన్ని తొలగించాలని కోరగా స్పందించిన అధికారులు బుద్వేల్ గ్రామం ప్రధానరహదారిలో నిరుపయోగకరంగాఉన్న విద్యుత్ స్తంభాన్ని తొలగించారు.గ్రామంలో ఏమైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకువస్తే ఆయా సంబంధిత అధికారులతో మాట్లాడి పరిష్కరించేందుకు చోరవ చూపుతానని నరేష్ యాదవ్ అన్నారు. ప్రజా సమస్యలను పరిష్కరించేందుకు తన వంతుగా కృషి చేస్తానని చెప్పారు.

ఉచిత వైద్య శిబిరం

చిలకలూరిపేట, మార్చి 12 (యదార్థవాది): నియోజకవర్గంలోని అన్ని గ్రామాలలో మెడికల్ క్యాంపులు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేస్తున్నామని జ్ఞానేశ్వర ఫౌండేషన్ చైర్మన్ షేక్ జాన్ సైదా అన్నారు.ఆదివారం నాడెండ్ల మండలం సంకురాత్రిపాడు గ్రామంలో జ్ఞానేశ్వర ఫౌండేషన్ ఆధ్వర్యంలో మాక్సీ విజన్, శ్రీ ఐ కేర్ డాక్టర్స్ చేత ఉచిత మెగా కంటి పరీక్షలు, కళ్ళ జోళ్లు,కంటి ఆపరేషన్ల కార్యక్రమంలో జ్ఞానేశ్వర ఫౌండేషన్ చైర్మన్ షేక్ జాన్ సైదా ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు.అనంతరం వైద్యులు పరీక్షలు చేసి గ్రామస్తులకు ఉచితంగా మందులు పంపిణీ చేశారు.ఏ కార్యక్రమంలో గ్రామ వైఎస్సార్సీపీ నాయకులు కొక్కిర చిట్టి బాబు,15వ వార్డు కౌన్సిలర్ జాలాది సుబ్బారావు, చల్లా యజ్ఞేశ్వరరెడ్డి బి వి రెడ్డి గొంటు శ్రీనివాసరెడ్డి జమ్మలమడక ఆదిబాబు మానుకొండ శేషిరెడ్డి శ్రీకాంత్, కరీమ్ రఫీ,జిలానీ,ఇమ్రాన్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ నేత కుర్మ య్యకు నివాళి

ఉప్పల్, మార్చి 12 (యదార్థవాది): బుడిగజంగాల నాయకుడు కుర్మయ్య అకాల మరణం చెందారు. విషయం తెలుసుకున్న, ఉప్పల్ ఏ-బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మందముల పరమేశ్వర్ రెడ్డి, డివిజన్ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి తుమల దేవి రెడ్డి భౌతికకాయనికి నివాళి అర్పించారు. వారి కుటుంబానికి ధైర్యం చెప్పారు. కుర్మయ్య మృతి కాంగ్రెస్ పార్టీకి తీరని లోటన్నారు. కాంగ్రెస్ పార్టీకి కుర్మయ చేసిన సేవలను గుర్తు చేశారు.

రామడుగు, మార్చి 12 (యదార్థవాది) : రామడుగు మండల కురుమ సంఘ నాయకులు మండల కురుమ సంఘం అధ్యక్షులు కదారి వీరయ్య ఆధ్వర్యములో దొప్పదండి నియోజకవర్గం శాసనసభ్యులు సుంకే రవిశంకర్‌ని మర్యాద పూర్వకముగా కలవడం జరిగినది. కురుమల కులవృత్తి అయినటువంటి గొర్రెల మేకల పెంపకదారుల వృత్తి సమస్యల గురించి అసెంబ్లీలో మాట్లాడిన విషయాల గురించి చర్చించడం జరిగినది.అలాగే శాసనసభలో రవిశంకర్ మా వృత్తి గురించి శాసన సభలో మాట్లాడిన రెండో విడత గొర్రెల పంపిణీ అయ్యే విధంగా కృషి చేసిన సుంకే రవిశంకర్‌ని అభినందించి శాలువాతో సన్మానించడం జరిగింది. రామడుగు మండల కురుమ సంఘ భవన నిర్మాణానికి పది లక్షల రూపాయలు కావాలని వినతి పత్రం అందించగా ఎమ్మెల్యే 10 లక్షల నిధులు మంజూరు చేయిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమములో జిల్లా కురుమ సంఘం ప్రధాన కార్యదర్శి కదారి అయిలయ్య రాష్ట్ర కార్యదర్శి ఎల్ఎపెల్లి లచ్చయ్య కురుమ పంచాయితీ కమిటి జిల్లా అధ్యక్షులు కోరె గట్టయ్య జిల్లా ఉద్యోగుల సంఘం ఉపాధ్యక్షులు ఈరల్ల విజయ్ కుమార్ సాయిల్ల రాఘులమల్లయ్య కదారి రాజేశం కచ్చు లింగయ్య కదారి రాయుడు సెవ్వాల కొమురయ్య గుంటి కొమురయ్య సాయిల్ల కనకయ్య పుల్ల పోచయ్య సాయిల్ల సంతోష్ సాయిల్ల అయిలయ్య తదితరులు పాల్గొన్నారు.

సరస్వతి శిశుమందిర్ కు కార్పొరేటర్ చేయూత

లక్షా 50 వేలతో షెడ్డు నిర్మాణం

ఉప్పల్, మార్చి 12 (యదార్థవాది) : ఉప్పల్ లోని సరస్వతి శిశు మందిర్ కు కార్పొరేటర్ మందుముల రజిత రెడ్డి దంపతులు అండగా నిలిచారు. శిశు మందిర్‌లో రూ.1.50 లక్షలతో షెడ్డు నిర్మాణం చేయించి చేయూత నందించారు.దేశానికి ఎంతో మంది మేధావులను అందించిన సరస్వతి శిశు మందిరాలను గురించి రాష్ట్ర ప్రభుత్వం పట్టించు కోవడం లేదని ఈ సందర్భంగా రజిత రెడ్డి ఆరోపించారు. ప్రభుత్వ పాఠశాలలో బాలికలకు కనీసం మూత్ర శాలలను నిర్మాణం చేయలేని దుస్థితి రాష్ట్రంలో ఉందన్నారు. ప్రజలకు సేవ చేయని, విద్యా సంస్థలకు చేయూతనివ్వని ప్రభుత్వాలకు బుద్ధి చెప్పాలని కోరారు. కార్యక్రమంలో సల్ల మల్ల రెడ్డి అంకన్నగారి మాధవరెడ్డి గుజ్జుల నర్సింహా రెడ్డి బోరంపేట్ కృష్ణ బాకారం లక్ష్మణ్ ఏనురి యాదగిరి శామీర్పేట్ హన్మంతు రెడ్డి, భూనం రఘునాథ్ రెడ్డి, సల్ల ప్రభాకర్ రెడ్డి, కుమ్మరి మాణిక్యం, వేముల నర్సింహా రెడ్డి, శంబుప్రసాద్ పోషకులు మందముల అంజిరెడ్డి మంజుల మాతాజీ భార్గవి మాతాజీ జంగారెడ్డి,బొడిగా మల్లేష్ ,తదితరులు పాల్గొన్నారు.

ప్రతి సోమవారం అన్నా క్యాంటీన్

ప్రారంభ ఏర్పాట్లను పర్యవేక్షించిన జ్యోతుల నెహ్రూ

గోకవరం, మార్చి 12 (యదార్థవాది) స్థానిక కాకినాడ రోడ్ లో గల ఆర్టీసీ కాంప్లెక్స్ ప్రక్కన ఎన్టీఆర్ శతజయంతి ఉత్సవాల్లో భాగంగా మాతనంగా ఏర్పాటు చేసిన ఎన్టీఆర్ విగ్రహం స్మారక మందిరం వద్ద ప్రతి సోమవారం అన్నా క్యాంటీన్ నిర్వహించడానికి ఈ సోమవారం నుండి నిర్వహించడానికి ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ ఏర్పాట్లను రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు జ్యోతుల నెహ్రూ పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో జగ్గంపేట మండల టిడిపి అధ్యక్షులు మారిశెట్టి భద్రం, గండేపల్లి మండల టిడిపి అధ్యక్షులు పో తుల మోహనరావు, టౌన్ టిడిపి అధ్యక్షులు పాండ్రంగి రాంబాబు, రాష్ట్ర వాణిజ్య విభాగం అధికార ప్రతినిధి కొత్త కొండబాబు, క్లస్టర్ ఇంచార్జ్ బొల్లం రెడ్డి రామకృష్ణ, రాష్ట్ర మైనార్టీ సెల్ కార్యదర్శి ఎం డి కాజా, విభిన్న ప్రతిభవంతుల జిల్లా అధ్యక్షులు మండపాక అప్పన్న దొర, కంటిపూడి రామయ్య, కోదూరి రమేష్, కొండ్రోతు శ్రీను, సందక శంకర్, కొండ్రోతు సుబ్బారావు, కొప్పు తాతారావు, మండుల షాప్ ప్రకాష్ బండారు నాని, తదితరులు పాల్గొన్నారు.

కారణాల రీత్యా మెడిసిన్ పూర్తి చేయలేక పోయిన తాను ఇంతమంది వైద్య విద్య పూర్తిచేసిన విద్యార్థులకు పట్టాలు ప్రదానం చేసే అపూర్వ అవకాశం లభించడం నిజంగా ఆ భగవంతుడి దయ అని రాజానగరం ఎమ్మెల్యే జక్కంపూడి రాజా అన్నారు. రాజానగరం జీఎస్ఎల్ వైద్య కళాశాలలో ఆదివారం జరిగిన కార్యక్రమంలో వైద్య విద్య పూర్తిచేసిన వారికి పట్టాల ప్రదానం కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని, విద్యార్థులకు పట్టాలు అందించారు. క్రీడా పోటీలలో ప్రత్యేక ప్రతిభ కనబరిచిన వైద్య విద్యార్థులకు బ్యాడ్మింటన్ దిగ్గజం పుల్లెల గోపీచంద్ బహుమతులు ప్రధానం చేశారు. అనంతరం జి.ఎస్.ఎల్ మెడికల్ కాలేజ్ ప్రాంగణం నందు నూతనంగా నిర్మించిన బ్యాడ్మింటన్ ఇండోర్ హాలు మల్టీ పర్పస్ ఆడిటోరియంను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జక్కంపూడి రాజా మాట్లాడుతూ మెడిసిన్ చదవాలనే ఆలోచన,కోరిక అందరికీ ఉన్నప్పటికీ, దేవుడు చాలా తక్కువ మందికి మాత్రమే ఆ అవకాశం కల్పిస్తాడని ఈ సందర్భంగా జరిగిన సభలో ఎమ్మెల్యే రాజా వ్యాఖ్యానించారు. జీఎస్ఎల్ వైద్య కళాశాలకు వచ్చినపుడు తనకు కొంచెం ఆనందం,కొంచెం బాధతో కూడిన ఫీలింగ్ కలుగుతుంద న్నారు.తాను కూడా 2006లో జీఎస్ఎల్ కళాశాలలో వైద్య విద్యను అభ్యసించడానికి చేరినప్పటికీ, తన తండ్రి అనారోగ్య పరిస్థితులు, వ్యక్తిగత కారణాల వల్ల భావిస్తున్నానన్నారు. మెడిసిన్ పూర్తి చేయడం ఆపామాషి కాదన్నారు. పట్టా తీసుకునే ఈ ఒక్క క్షణం కోసం ప్రతీ వైద్య విద్యార్థి ఐదున్నరేళ్లు యజ్ఞం చేస్తాడన్నారు. కుటుంబాన్ని,వ్యక్తిగత సరదాలను పక్కనపెట్టి, కష్టపడితేనే ఈ డిగ్రీ వస్తుందన్నారు. కోవిడ్ వంటి మహమ్మారి సమయంలో ఎంత హైరాదాలో ఉన్న వారైనా, ఎంతటి కోటీశ్వరుడైనా ఏమీ చేయలేని నిస్సహాయ స్థితి అని, అలాంటి సమయంలో ప్రాణాలు కాపాడింది వైద్యులేనని ఎమ్మెల్యే రాజా పేర్కొన్నారు. ఇంతటి సర్వోత్కృష్టమైన వృత్తి వైద్య వృత్తి అని, ప్రత్యక్షంగా కనిపించేవారే దేవుళ్లని తాను చెబుతానన్నారు. పట్టాలు తీసుకున్న వైద్య విద్యార్థులంతా జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో పేరు ప్రఖ్యాతులు గడించే వైద్యులుగా ఎదగాలని మనసారా కోరుకుంటున్నానని ఎమ్మెల్యే రాజా ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో జీ.ఎస్.ఎల్ వైద్య కళాశాల చైర్మన్ గన్ని భాస్కరరావు, బ్యాడ్మింటన్ దిగ్గజం పుల్లెల గోపీచంద్, కార్డియోథొరాసిక్ సర్జన్ బెంగుళూరు డాక్టర్ ధన్య ప్రకాశ్,సినీ యాక్టర్ శ్రీ వి.నాగినీడు కళాశాల విద్యార్థులు, అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

ఛలో ఢిల్లీనీ జయప్రదం చేయండి

సిఐటియు జిల్లా అధ్యక్షులు చిన్నపాక లక్ష్మీనారాయణ

మునుగోడు, మార్చి 12 (యదార్థవాది) దేశంలో బిజెపి నాయకత్వంలోని మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక, రైతాంగ, ప్రజా వ్యతిరేక విధానాలను ప్రతిఘటించడానికే ఏప్రిల్ 5న చలో ఢిల్లీ నిర్వహిస్తున్నామని ఈ చలో ఢిల్లీకి కార్మికులు రైతాంగం ప్రజలు పెద్ద ఎత్తున తరలిరావాలని సిఐటియు జిల్లా అధ్యక్షులు చినపాక లక్ష్మీనారాయణ,రైతు సంఘం రాష్ట్ర నాయకులు బండ శ్రీశైలం పిలుపునిచ్చారు. సిఐటియు, వ్యవసాయ కార్మిక సంఘం, రైతు సంఘాల చండూర్ మండల కమిటీల ఆధ్వర్యంలో ఐక్య మండల సదస్సు స్థానిక మార్కెట్ యార్డులో నిర్వహించారు. ఈ సదస్సుకు ముఖ్య అతిథిగా హాజరైన వారు మాట్లాడుతూ మోడీ ప్రభుత్వం2వ సారి అధికారంలోకి వచ్చిన తర్వాత రైతాంగ కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలను వేగంగా అమలు చేస్తుందని విమర్శించారు. ఎన్నికల ముందర ధరలు తగ్గిస్తానని ఏటా రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని రైతుల ఆదాయాన్ని రెట్టింపు చేస్తామని సల్లధనం తెచ్చి ప్రతి కుటుంబం అకౌంట్లో 15 లక్షలు వేస్తామని వాగ్దానాలు చేసిన మోడీ వాగ్దానాలకు భిన్నంగా కార్పొరేట్ అనుకూల ప్రజా వ్యతిరేక విధానాలను అమలు చేస్తుందని ఈ విధానాలను ప్రతిఘటించడానికి ఏప్రిల్ 5న మూడు సంఘాల ఆధ్వర్యంలో ఛలో ఢిల్లీ నిర్వహిస్తున్నామని అన్నారు. దేశ స్వాతంత్రానికి ముందు ఆ తర్వాత కార్మిక వర్గం పోరాడి సాధించుకున్న 44 కార్మిక చట్టాల్ని రద్దుచేసి నాలుగు లేబర్ కోడ్స్ తెచ్చారని దీనితో కార్మిక వర్గ హక్కులను కాల రాయపడుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజల రెక్కల కష్టంతో నిర్మితమైన ప్రభుత్వ రంగ సంస్థల్ని కారుచౌకగా స్వదేశీ విదేశీ కార్పొరేట్ శక్తులకు దారాదత్తం చేస్తున్నారని అన్నారు. ఫిబ్రవరి 1న కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన 45 లక్షల 3వేల 97 కోట్ల బడ్జెట్ లో సంక్షేమ రంగాన్ని విస్మరించి కార్పొరేట్లకు ఊడిగం చేసేదిగా ఈ బడ్జెట్ ఉందని విమర్శించారు. పిడిఎస్ కు 90 వేల కోట్లు రైతుల ఎరువుల సబ్సిడీకి 50 వేల కోట్లు, ఉపాధి హామీకి సగానికి సగం బడ్జెట్ తగ్గించారని విద్య,వైద్య రంగాలకు కూడా నామ మాత్రం కేటాయింపులు చేశారని ఇది ఏ రకమైన సంక్షేమమో మోడీ చెప్పాలని ప్రశ్నించారు. ఈ సదస్సులో సిఐటియు మండల కన్వీనర్ మోగుదాల వెంకటేశం, కల్లుగీత కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి జెర్రిపోతుల ధనుంజయ్ గౌడ్, రైతు సంఘం నాయకులు నరసింహా, సిఐటియు నాయకులు వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

జమ్మిగడ్డలో ఇంటింటికీ తెలుగు దేశం

టీటీడీపీ రాష్ట్ర కార్యదర్శి నీరుకొండ సతీష్ బాబు

కాప్రా, మార్చి 12 (యదార్థవాది) : తెలుగుదేశం పార్టీ ఇంటింటికీ తెలుగుదేశం కార్యక్రమంలో బాగంగా తెలుగుదేశం పార్టీ ఉప్పల్ నియోజకవర్గం టీటీడీపీ రాష్ట్ర కార్యదర్శి నీరుకొండ సతీష్ బాబు ఆధ్వర్యంలో ఆదివారం ఏ.ఎస్.రావు నగర్ డివిజన్ పరిధి జమ్మిగడ్డలో ఇంటింటికీ తిరిగి ప్రచారం చేశారు. గత కాలంలో తెలుగుదేశం పార్టీ హయాంలోనే తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి జరిగిందని, మళ్లీ తెలంగాణ అభివృద్ధి చెందాలంటే తెలుగుదేశంపార్టీని గెలిపించి అధికారంలోకి తీసుకురావాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో టీడీపి జాతీయ అధికార ప్రతినిధి జ్యోత్స్న, టీటీడీపి రాష్ట్ర కార్యదర్శి నీరుకొండ సతీష్ బాబు, మాల్కాజిగిరి పార్లమెంట్ తెలుగు యువత అధ్యక్షులు సాయి నాగార్జున పాల్గొన్నారు. ఈ సందర్భంగా అధికార ప్రతినిధి జ్యోత్స్న మాట్లాడుతూ ఇంటింటి తెలుగుదేశం కార్యక్రమం ప్రజల వద్దకు చేరి టిడిపి ప్రభుత్వ కాలంలో చేసిన అభివృద్ధి కార్యక్రమాలను, ప్రజలకు వివరిస్తూ గతంలో జరిగిన అభివృద్ధి గురించి, ప్రస్తుత ప్రభుత్వ అభివృద్ధి వ్యత్యాసం గురించి ప్రజల్లో తీసుకెళ్లి, గతంలో మాజీ ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడు చేసిన అభివృద్ధి కార్యక్రమాలు హైదరాబాదు నగరాన్ని ప్రపంచం స్థాయిలో గుర్తించాలని దృఢ సంకల్పంతో ఐటీ హబ్, రాజీవ్ గాంధీ ఇంటర్నేషనల్ ఎయిర్ ఫోర్ట్, బెటర్ రింగ్ రోడ్డులను అలాగె సిటీలోనీ ఫ్లైఓవర్లు మొదలగు వాటిని హైదరాబాద్ సిటీలో నిర్మించిన ఘనత ఒక చంద్రబాబు మాత్రమే అన్నారు. బిల్ గేట్స్ బిల్ క్లింటన్ లాంటి ప్రపంచ మేధావులను హైదరాబాదుకు తీసుకువచ్చి, హైదరాబాదు అభివృద్ధి పరిచిన నాయకుడు చంద్రబాబు ఎంతో కృషి చేసిన అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను ప్రతి ఇంటింటికి వెళ్లి వివరించారు. గత 18 సంవత్సరాలు టీడీపీ పార్టీ అధికారం లేకున్నా కూడా, ప్రజల్లో టిడిపి పార్టీ ప్రజల మదిలో నాటకపోయిందన్నారూ. కచ్చితంగా రాబోయే రోజుల్లో టిడిపి పార్టీ అధికారంలోకి వచ్చే విధంగా కృషి చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపి నాయకులు రాములు యాదవ్, బొల్లా వెంకటేష్, జంగారెడ్డి, హేమంత్ కుమార్ గౌడ్, గోపి, చంద్రశేఖర్, మౌలాలి, వినయ్, రమేష్, నాగార్జున, జూపల్లి సన్నీ తదితరులు పాల్గొన్నారు.

వెలుగు ఏపీడిని సస్పెండ్ చేయాలి

వెలుగు సీసీని విధుల నుండి తొలగించాలి

చింతూరు, మార్చి 12 (యదార్థవాది) : అవినీతికి పాల్పడిన రంపచోడవరం వెలుగు అసిస్టెంట్ ప్రాజెక్ట్ డైరెక్టర్‌ను సస్పెండ్ చేయాలని, వై రామవరం కమ్యూనిటీ కోఆర్డినేటర్‌ను విధుల నుండి తొలగించాలని గిరిజన సంఘం నాయకులు అల్లూరి సీతారామరాజు జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేయడం జరిగిందని కంభం శాంతిరాజు తెలిపారు. వెలుగు ఆఫీసులో చీకటి రాజ్యం ఏలుతుందని, వెలుగు అంటే దబ్బులు దండుకునే ఒక నిధి అని ఆయన ఆరోపించారు. వై రామవరం వెలుగు ఆఫీసులో సీసీగా పని చేసిన బి నీలవేణి మండలంలోని దేవరమడుగుల, దాలిపాడు, వై రామవరం, చవిటి దిబ్బలు గ్రామాల గ్రూపు నుండి సుమారు 7 లక్షల రూపాయలు నిధులు దుర్వినియోగపరచారని ఆయన ఆరోపించారు. వెలుగులో పనిచేస్తున్న సీసీ నీలవేణి అనే ఉద్యోగస్తురాలు నిధులు సొంత అవసరాలకు ఉపయోగించడం చట్టరీత్య నేరమని కంభం శాంతిరాజు ఆరోపించారు. నిధుల దుర్వినియోగం పై వై రామవరం వెలుగు ఏపీఎం మధుబాబు రంపచోడవరం ఏపీడీకి లిఖితపూర్వ ఫిర్యాదు చేశారని ఆయన తెలిపారు. సీసీ పై ఏ విధమైన శాఖా పరమైన చర్యలు తీసుకోకపోగా 72 నెలలు వాయిదాలలో సొమ్ము తిరిగి చెల్లించాలని అనడం శోచనీయమని ఆయన ఆరోపించారు. ఈ విషయం బటిడిపి ప్రాజెక్ట్ ఆఫీసర్ కు తెలియకుండా జాగ్రత్త పడ్డారని ఆరోపించారు. ఈ నిధులదుర్వినియోగంలో పాత్రధారి, సూత్రధారుల ను వెంటనే విధుల నుండి తొలగించి శాకాపరమైన విచారణ చేపట్టి, నష్టపోయిన గ్రూపులకు తిరిగి సొమ్ములు చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు.సకాలంలో పై అధికారులు చర్యలు తీసుకోకపోతే గిరిజన సంఘం తరఫున పోరాటం ఉద్భతం చేస్తామని వీరు హెచ్చరించారు.

బాలాజీ నగర్ లో మంత్రి మల్లారెడ్డి పర్యటన

కౌన్సిలర్ మంగళ పూరి వెంకటేష్

కీసర, మార్చి 12 (యదార్థవాది) దమ్మాయిగూడ మున్సిపాలిటీ పరిధి 4వ వార్డులోనీ అహ్మద్ గూడలో స్థానిక కౌన్సిలర్ మంగళపూరి వెంకటేష్ ఆధ్వర్యంలో గత వర్షా కాలంలో వరదల వలన తీవ్రంగా మునిగిపోయి, వరద ముప్పు కలిగిన బాలాజీ నగర్ కాలనీని ఆదివారం తెలంగాణ రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి చామకూర మల్లారెడ్డి స్వయంగా పర్యవేక్షించి, కాలనీవాసుల సమస్యలను అడిగి తెలుసుకోవడం జరిగింది. ప్రజల కష్టాలను గుర్తించి రానున్న రోజులలో వర్షాల వలన, రాంకీ సంస్థ ద్వారా విడుదలయ్యే లిచిడ్ వాటర్ ద్వారా కాలనీకి ఎంతో ముప్పు ప్రమాదం పొంచి ఉందని గమనించి తక్షణమే రూ. మూడు కోట్ల వ్యయం తో బాలాజీ నగర్ కాలనీ సమస్యను పరిష్కరించి, కాలనీ ప్రజలను కాపాడుకుంటానని మంత్రి వాగ్దానం చేయడం చేశారు. కాలనీ వాసులు సమస్యలపై మంత్రి మాట ఇవ్వడంతో కాలనీవాసులు సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో దమ్మాయిగూడ చైర్ పర్సన్ ప్రణీత శ్రీకాంత్ గౌడ్, వైస్ చైర్మన్ నరేందర్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ శ్రీనివాస్ గౌడ్, భాస్కర్ గౌడ్, బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తిరుపతిరెడ్డి, యూత్ అధ్యక్షులు మణికంఠ, కౌన్సిలర్లు నాను నాయక్, సుజాత, నరసింహా రెడ్డి, రమేష్ గౌడ్, సంపన్న బోలు హరి గౌడ్, 4వ వార్డు అధ్యక్షులు ఎస్ కె బాకర్, ఎస్టీ సెల్ అధ్యక్షులు రవి రాజ్ రాథోడ్, యూత్ అధ్యక్షులు నగేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

సిసి కెమెరాలను ప్రారంభించిన సీఐ

కౌన్సిలర్ మాదిరెడ్డి వెంకటరెడ్డి

కీసర, మార్చి 12 (యదార్థవాది) : నాగారం మున్సిపల్ పరిధి15వ వార్డు లోని సాయిబాబా కాలనీలో కౌన్సిలర్ మాదిరెడ్డి వెంకటరెడ్డి సొంత ఖర్చుతో 15 సిసి కెమెరాలను లక్షా 40 వేలతో ఏర్పాటు చేసిన సీ సీ కెమారాలను కీసర పోలిస్ స్టేషన్ సిఐ శ్రీ రఘువీర్ రెడ్డి ప్రారంభించారు. అనంతరం సిఐ మాట్లాడుతూ.. స్థానిక ప్రజలు, కాలనీ వాసులు ఈ సీసీ కెమెరాతో ఏర్పాటుతో భద్రత కట్టుదిట్టం చేసినట్టు అయిందని, ఇది రాత్రి పూట స్పష్టమైన వీడియో ను రికార్డ్ చేయగలదని, ఎలాంటి గొడవులైన గుర్తించడం సులువుగా ఉంటుంది. ఈ సీసీ కెమెరాలు ఏర్పాటు చేసిన కౌన్సిలర్ మాదిరెడ్డి వెంకటరెడ్డి నీ ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై రాజు, కో - ఆప్షన్ షఫీ, కాలనీ అధ్యక్షులు సోమిరెడ్డి, సెక్రటరీ మోహన్, ఉపేందర్ రెడ్డి, ప్రవీణ్, కాలనీ అసోసియేషన్ సభ్యులు, కాలనీవాసులు పాల్గొన్నారు.

ఘనంగా వైయస్సార్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం

సుపరిపాలనకు పర్యాయపదం జగనన్న ప్రభుత్వం: జడ్పీటీసీ బిందు మాధవి

జగ్గంపేట, మార్చి 12 (యదార్థవాది) సుపరిపాలనకు పర్యాయపదం జగనన్న ప్రభుత్వం అని జగ్గంపేట జడ్పీటీసీ ఒమ్మి బిందుమాధవి రఘురామ్ అన్నారు. ఆదివారం జగ్గంపేట నియోజకవర్గ కేంద్రం లో వై యస్ ఆర్ సేవాదళ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మరియు, రామచంద్రాపురం పార్టీ పరిశీలకులు, జగ్గంపేట సీనియర్ నాయకులు ఒమ్మి రఘురామ్ ఆధ్వర్యంలో జరిగిన పార్టీ ఆవిర్భావ వేడుకలలో పాల్గొన్న జడ్పీటీసీ బిందు మాధవి స్వర్గీయ వై యస్ ఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. పార్టీ జెండా ఆవిష్కరించి, కేక్ కట్ చేసి పార్టీ శ్రేణులతో కలసి సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా జడ్పీటీసీ మాట్లాడుతూ జగనన్న ప్రభుత్వం మాట్లాల ప్రభుత్వం కాదని చేతల ప్రభుత్వం అన్నారు, మ్యానిఫెస్టోలో 95శాతం హామీలు అమలు పరచి సుపరిపాలన అందిస్తుంది అన్నారు. ఒమ్మి రఘురామ్ మాట్లాడుతూ జగ్గంపేటకు వై యస్ ఆర్ కాంగ్రెస్ పార్టీకి అవినాభావ సంబంధం ఉందని, వై యస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ జగ్గంపేటలో పుట్టిన పార్టీ అని పార్టీ పేరును 2011 మార్చి 11 న జగ్గంపేటలో జగనన్న ప్రకటించారని, మార్చి 12 అంటే ఇదే రోజు ఇదుపుల పాయలో వైయస్ ఆర్ సమాధివద్ద పార్టీ జెండా ఆవిష్కరించారన్నారు. ఈ జెండా ఎందరో పేదల జీవితాలను మార్చిందని, నమ్మకాన్ని, విలువలు, విశ్వసనీయతకు నిలుపుటద్దం అన్నారు. జగనన్న జగ్గంపేట మీద ఉంచిన నమ్మకాన్ని జగ్గంపేట నియోజకవర్గ ప్రజలు వమ్ము చేయలేదని రెండు సార్లు 2014 లోను, 2019 లోను పార్టీని గెలిపించారని, 2024 లో మరొక సారి జగ్గంపేటలో వై యస్ ఆర్ పార్టీ గెలిచి హ్యాట్రిక్ సాధిస్తామని, వ్రాసి పెట్టుకోమని ప్రతిపక్షాలకు సవాలు విసిరారు. నియోజకవర్గ కేంద్రంలో ఈ రోజులానే ఈ జెండా 2024లో ఎగురుతుందన్నారు. ఆ గెలుపుకు కార్యకర్తలు అందరూ సైనికులు లా పనిచేయడానికి సిద్ధంగా ఉన్నారన్నారు.వై యస్ ఆర్ కాంగ్రెస్ పార్టీకి కార్యకర్తలే బలమని,మా కార్యకర్తలు నిస్వార్థంగా పనిచేస్తారే కానీ పెత్తనం చేయాలనుకోమని అన్నారు.జగ్గంపేట నియోజకవర్గంలో పార్టీ ని నాయకులు మోసం చేస్తారే కానీ మాలాంటి నిబద్ధత గల కార్యకర్తలకు నియోజకవర్గంలో కొదవ లేదన్నారు.మాకు పార్టీ గెలుపు మాత్రమే ముఖ్యమన్నారు, జగన్ మా నాయకుడన్నారు. జగనన్న పాలన అభివృద్ధి సంక్షేమం రెండు కళ్ళుగా ముందుకు వెళుతుందని అన్నారు. జగ్గంపేట ఉప సర్పంచ్ బందారు రాజా మాట్లాడుతూ వై యస్ ఆర్ ప్రభుత్వం కరోనా సమయంలో కూడా సంక్షేమ పథకాలు అందించి పేదలను ఆదుకుందన్నారు.ఈ వేడుకలలో సేవా కార్యక్రమంలో భాగంగా పులిహార, మజ్జిగపంపిణీచేశారు.కేక్‌లు,స్వీట్స్‌పంపిణీచేసిశుభాకాంక్షలు తెలియజే శారు.కార్యక్రమంలో ఎంపీటీసీలు గొల్లపల్లి పద్మ శ్రీనివాస్, ఆకుల సూర్యభవానీ శ్రీధర్, చెరుకూరి మేరీ విజయ జయరాజ్, చిట్టిమాని సత్యనారాయణ, పెద్దాడ రాజబాబు, నీలపల్లి అప్పారావు, కిలపర్తి వీరబాబు, కాపవరపు ప్రసాద్, పెద్దఎత్తున పార్టీ నాయకులు, కార్యకర్తలు, సచివాలయ కన్వీనర్లు, గృహసారధులు, మహిళలు పాల్గొన్నారు.

ముక్తికలను నాటడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ మాట్లాడుతూ అధిక ఆదాయంతో పాటు అంతర పంటలకు అవకాశం గా ఉన్న ఆయిల్ పామ్ సాగుపంటల పర్యాటకుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రోత్సహిస్తుందన్నారు. మెట్ట ప్రాంత రైతులు ఆయిల్ పామ్ సాగుకు ఆసక్తి చూపుతున్నారన్నారని అన్నారు. అనంతరం తిమ్మాయపల్లి గ్రామం లో పోచమ్మ బోనాల కార్యక్రమంలో ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ పాల్గొన్నారు. ఎమ్మెల్యే వెంట కొడిమ్యాల ఎంపీపీ మేనేని స్వర్ణలత-రామచర్యులు రావు, జడ్పీటీసీ పునుగోటి ప్రశాంతి, సర్పంచ్ ఫోరం మండల అధ్యక్షులు పునుగోటి కృష్ణారావు, పి.ఎస్.సి.ఎస్. వైస్ర్మన్ బండ రవీందర్ రెడ్డి, పోలు రామేందర్,వైస్ ఎంపీపీ పద్మపల్లి ప్రసాద్, వెల్సాల సర్పంచ్ ఊట్కూరి రాజశేఖర్ రెడ్డి, ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షులు మల్లారెడ్డి, వివిధ గ్రామాల సర్పంచులు ఎంపీటీసీలు, ప్రజాప్రతినిధులు, భారాస పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఆలయ కమిటీ సన్మానం

నర్సాపూర్, మార్చి 12(యదార్థ వాది) కౌడిపల్లి మండలం తునికి నక్క పోచమ్మ జాతర ఉత్సవాల్లో భాగంగా ఆలయ కమిటీ డైరెక్టర్ దొంతుల దుర్గయ్య, టీఆర్ఎస్ సోషల్ మీడియా కోఆర్డినేటర్ రామాంజనేయులు కు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో శాలువాతో సన్మానించారు. అనంతరం జడ్పీటీసి కవిత శాలువాతో సన్మానించి మాట్లాడారు. జాతర ఉత్సవాల్లో పాల్గొని ప్రజలకు ఎప్పటికప్పుడు సమస్యలపై పరిష్కరిస్తూ ఆలయ కమిటీకి పనిచేయటం సంతోషమని తెలిపారు. వారి వెంట ఆలయ వైద్యర్ గోపాల్ రెడ్డి, తహసీ మోహన్ రెడ్డి, వైద్యర్లు ఉన్నారు.

బిజెపి...బిఆర్ఎస్ పార్టీలు రెండు రెండే

ముస్తాబాద్ కాంగ్రెస్ మండలాధ్యక్షులు గజ్జెల రాజు

ముస్తాబాద్, మార్చి 12(యదార్థ వాది) రాజన్న సిరిసిల్ల జిల్లా, ముస్తాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు,మాజీ ఎంపీటీసీ గజ్జల రాజు దేశ రాజధాని ఢిల్లీలో ఏర్పాటు చేసిన భారత్ జపాన్ కార్యక్రమంలో మాట్లాడుతూ కేంద్రంలో బీజేపీ, రాష్ట్రంలో బిఆర్ఎస్ ఈ రెండు ప్రభుత్వాలు యావత్త యువతను మత్తొన్మాదానికి, డ్రగ్స్,గంజాయి వంటలో ముంచుతూ యువత జీవితాలతో ఆడుకుంటుందని,వారిని కాపాడాల్సిన ప్రభుత్వాలే పాలన వ్యవస్థను అస్తవ్యస్తంగా తయారు చేశారని దృష్టిమెళ్తారు. ప్రజలు సమస్యలు పట్టించుకోకుండా ఉద్యోగాలు ఇవ్వకుండా కోట్లలో జేబులు నింపుకునే విదంగా తయారయ్యాన్నారు. బదుగు బలహీన వర్గాలకు న్యాయం చేయాల్సింది పోయి కుల మత బేధాలతో ప్రజలను రెచ్చగొడుతూ నల్ల చట్టాలను రాజ్యాంగాలను మారుస్తూ అవలంభిస్తున్న తీరును కండిస్తున్నామని పెచ్చరించారు. వెనుకబడిన ప్రాంతాలను అభివృద్ధి చెయ్యాలని డిమాండ్ చేశారు. ధీర్ఘిలో ఈ అవకాశం ఇచ్చిన భారత్ జపాన్ కార్యక్రమ తెలంగాణ ఇంచార్జి గాదె ఇన్నారెడ్డి,భారత్ జపాన్ కమిటీ మెంబర్ ముచ్చర్ల శ్రీనివాస్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

భూ తగాదాలు పరస్పరం దాడులు

దోర్నకల్, మార్చి 12 (యదార్థవాది) కోర్టు తీర్పు కు లోబడి తమ భూమిని సాగు చేసుకుంటుండగా నందిగామ శ్రీనివాస్ రెడ్డి దాడికి పాల్పడ్డాడని నంది గామ హైమావతి ఆరోపించారు. హైమావతి తెలిపిన వివరాల ప్రకారం మందలంలోని చేరుమల్ల సంకీస రెవెన్యూ పరిధిలోని 105,106 సర్వేనెంబర్ లలో తమ భూమిని దొంర్ తో రదును చేస్తున్న క్రమంలో శ్రీనివాస్ రెడ్డి అనే వ్యక్తి కుమారుడు వెంకట్ రెడ్డి అనే వ్యక్తి కుమారుడు సైతం ధిక్కరిస్తూ తమ భూమి మీదికి వచ్చి దాడులకు పాల్పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కోర్టు పోలీస్ ప్రొటెక్షన్ కల్పించిందన్నారు.అయినప్పటికీ జనార్ధన్ రెడ్డి,శ్రీనివాస్ రెడ్డి ఇరువురు చంపుతామని బెదిరిస్తూ భయ భ్రాంతులకు గురిచేస్తున్నారు. దొంర్ డ్రైవర్ సుమన్ పై దాడి చేసి గాయపరిచినట్లు తెలిపారు.ఘటనల కాలంలో ఇరువైపుల పోలీసులకు ఫిర్యాదు చేసినప్పటికీ వారి ఆగడాలు ఆగడం లేదని అన్నారు.ఈనెల 3న కేసు సైతం నమోదయిందని తెలిపారు. జిల్లా కలెక్టర్,ఎస్పీని కలిసి తమ గోడు వెల్లబోసుకున్నట్లు తెలిపారు. పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసినట్లు వెల్లడించారు.పూర్తిస్థాయి విచారణ జరిపి న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు.

ఘనంగా వైఎస్సార్ సిపి ఆవిర్భావ దినోత్సవం

తిరుపతి ఎంపీ మద్దెల గురుమూర్తి

తిరుపతి, మార్చి 12(యదార్థవాది) వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భగా తిరుపతి ఎంపీ మద్దెల గురుమూర్తి కార్యాలయంలో ఘనంగా సంబరాలు చేసుకొన్నారు. ముందుగా వైఎస్సార్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించిన ఎంపీ గురుమూర్తి పార్టీ జెండా ఎగరవేశారు. అనంతరం కేకు కట్ చేసి కార్యకర్తలకు పంచిపెట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కుట్రలు, కుతంత్రాలకు ఎదురొడ్డి రాజన్న రాజ్యమే లక్ష్యంగా ప్రజా సంక్షేమం కోసం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఉద్భవించిందని సంక్షేమ పాలన అందిస్తూ ప్రతిపక్షాల కుట్రలను, నమ్మశక్యం అడినమిస్తూ బదుగు బలహీన వర్గాలకి రాజ్యాధికారం కల్పిస్తూ వేలితో 12 పనులఅయి పూర్తి చేసుకొని 13వ పనంతం లోకి అదుగిడుతున్న సందర్భంగా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జగన్మోహన్ రెడ్డి, పార్టీ నాయకులకు,కార్యకర్తలకు శుభాకాంక్షలు తెలియజేసారు. మరో 30 సంవత్సరాలపాటు ఇదే సంక్షేమ పాలన కొనసాగాలని ఆకాంక్షిస్తున్న అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు జై జగన్ నినాదాలతో హొరెత్తించారు.

అంతర్ రాష్ట్ర కరాటే పోటీలు ప్రారంభం

పోటీలను ప్రారంభించిన
జడ్పీ చైర్ పర్సన్ న్యాలకొండ అరుణ

మేడ్చలవాడ, మార్చి12(యదార్థవాది) రాజన్న సిరిసిల్ల జిల్లా, మేడ్చలవాడ పట్టణంలో రాజన్న సిరిసిల్ల కరాటే అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన మూడవ అంతరాష్ట్ర కరాటే పోటీల కార్యక్రమాన్ని ఆదివారం జడ్పీ చైర్ పర్సన్ న్యాలకొండ అరుణ రాఘవ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా జడ్పీ చైర్ పర్సన్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్య మంత్రి కెసిఆర్ ప్రతి అమ్మాయి కరాటే శిక్షణ పొంది ఉండాలనే ఉద్దేశ్యంతో ప్రతి ప్రభుత్వ పాఠశాలలో ఒక నెల కరాటే శిక్షణ అందించడంద అరుగుతుందన్నారు. ఆడపిల్లలు,మహిళల రక్షణ కోసం షీ టీమ్స్,నిర్భయ కేంద్రం లాంటివి ప్రభుత్వం ఏర్పాటు చేసిందని, ప్రతి విద్యార్థి కూడా కరాటే నేర్చుకొని ఉండాలని జడ్పీ చైర్ పర్సన్ న్యాలకొండ అరుణ రాఘవరెడ్డి సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ రామిరీడ్డపు మాధవి రాజు,కరాటే ఇంటర్నేషనల్ కోచ్ పసంత్ కుమార్,టోర్నమెంట్ చీఫ్ ఎం. ఏ. మన్నాన్, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి పనులకు తూట్లు పొడుస్తున్న కేంద్రం

వ్యవసాయ కార్మిక సంఘం
జిల్లా అధ్యక్షులు సింగారపు రమేష్

దేవరుప్పుల, మార్చి 12 (యదార్థవాది) దేవరుప్పుల మండలం ప్రజా సంఘాల మండల స్థాయి సదస్సులో జనగామ జిల్లా తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం అధ్యక్షులు సింగారపు రమేష్ మాట్లాడుతూ కేంద్రంలో గత తొమ్మిది సంవత్సరాలుగా కేంద్రంలో అధికారం చలా ఇస్తున్న బిజెపి ప్రభుత్వం అన్ని తరగతుల ప్రజానీకం యొక్క ఆశల్ని నిరాశలు చేసిందని, దేశ సంపదనంతా కార్పొరేట్ వ్యక్తులకు దోచిపెడుతున్నదని, నిరసించే ప్రజలను మతం పేరుతో తీర్చుకున్నారు. రెద్ది రాజుల నారాయణ, బసవ రాపు చంద్రశేఖర్ ల అధ్యక్షతన జరిగిన ప్రజాసంఘాల మండల స్థాయి సదస్సులో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టంకి తూట్లు పొడిచే తన విధానంలో భాగంగా కేటాయింపులను ఇవ్వెల్లో అతి భారీగా తగ్గించి వేశారని, దేశంలు పందించే పంటలకు మద్దతు ధరను గ్యారంటీ చేయడంలో ఈ ప్రభుత్వం విఫలమైందని ఈ సందర్భంగా రమేష్ అన్నారు. అనేక దశాబ్దాలుగా పోరాడి సాధించుకున్న కార్మిక హక్కులను లేకుండా చేస్తున్నదని విమర్శించారు. అంబానీ అదా నీ లాంటి వాళ్లకు లక్షల కోట్ల లిలువ చేసే దేశ సంపదను కట్టబెడుతున్నారని అన్నారు. సంవత్సరంలో రెండు కోట్ల ఉద్యోగాలు, ప్రతి పేద వాడి అకౌంట్లో 15 లక్షల రూపాయలు వేస్తానని వాగ్దాన చేసిన ప్రభుత్వం దాన్ని మరిచి పోయిందని అన్నారు.

ఈ విధానాలను నిరసిస్తూ ఏప్రిల్ రెవ తేదీన ధీర్ఘిలోని జంకర్ మంకర్ వద్ద కార్మిక కర్షక సంఘాలతో నిర్వహించనున్న మహారర్యాల్లో అధిక సంఖ్యలో పాల్గొనాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వెంకట్ రెడ్డి, ఉప్పలయ్య, ప్రజుయ్, యాదగిరి, తదితరులు పాల్గొన్నారు.

రైస్ మిల్లు ప్రారంభించిన మంత్రి

దేవరుప్పుల, మార్చి 12 (యదార్థవాది) మండలకేంద్రంలోని బండ కొత్తపల్లి రోడ్ ప్రక్కన నూతనంగా నిర్మించిన శ్రీ మల్లికార్జున రైస్ మిల్ ను ప్రారంభించిన రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ మంచినీటి సరఫరా శాఖల మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు'. పాల్గొన్న టీఆర్ఎస్ మండల అధ్యక్షులు గోగుల వెంకటయ్య, ఎంపిపి బస్స పావెత్రి మల్లేశ్,జిల్లా నాయకులు పల్ల సుందర్ రావెద్డి,టీఆర్ఎస్ శ్రేణులు,తదితరులు.

వికలాంగునికి చేయూత

రాజేంద్రనగర్, మార్చి 12(యదార్థవాది) మనుషుల్లో ఉన్న మానవత్వాన్ని మరోమారు నిరూపించారు. ప్రముఖ వ్యాపారవేత్త కందికంటి సిద్ధారెడ్డి.తన సంపానలలో భాగంగా ప్రజలకు బాగుచేయాలని సంకల్పంతో శంషాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని ఇబ్రహీంపట్నం దాదాపుగా అనేక సేవ కార్యక్రమాలు చేపట్టిన ఆయన. మరోమారు ఆయన మానవత్వాన్ని చాటుకున్నారు. శంషాబాద్ మండలంలోని చిన్న గోల్కొండ గ్రామానికి చెందిన ఓ వికలాంగురాలికి తన సొంత డబ్బుతో నాలుగు చక్రాల వాహనాన్ని అందజేశారు.ఈ సందర్భంగా సదరు వికలాంగురాలు కందికంటి సిద్ధి రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు.

ఆయిల్ ఫామ్ పంటలతో అధిక లాభాలు

దేవరుప్పుల, మార్చి 12 (యదార్థవాది) మండలం కదవెంది గ్రామం లో ఆయిల్ ఫీడ్ కార్పొరేషన్ మరియు ఉద్యానవన శాఖ ఆధ్వర్యంలో ఆయిల్ ఫామ్ మొక్కలు ఏరువు. బాలశౌర్ధి, రసీల్ రెడ్డి, మోహన్ రెడ్డి, రైతుల వ్యవసాయ క్షేత్రంలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఫీల్డ్ ఆఫీసర్ మౌనిక మాట్లాడుతూ రైతులు ఆయిల్ ఫామ్ పంటకు ఉన్న రాయితీలను వినియోగించుకొని తక్కువ సమయంలో ఎక్కువ లాభాలు పొందవచ్చని వివరించారు. ఈ కార్యక్రమంలో కదవెంది గ్రామ ఎతసో ట్రీకాండ్, ఉప సర్పంచ్ కాశబోయిన నాగేష్ , ఎంపిటిసి కవిత రత్నాకర్ రెడ్డి, మండల కో ఆప్షన్ సభ్యులు ఎండి మజార్, వార్డు మెంబర్లు రాకే రహిల్ రెడ్డి, మండల అధికార ప్రతినిధి సుదిగల హనుమంతు, టీఆర్ఎస్ అధ్యక్షుడు జాటిపెల్లి మహేష్ , తూమ్మ ప్రతాప్ రెడ్డి, పోతీరెడ్డి అంజిరెడ్డి, కాష్మీయిం మల్లేష్, మైనాల భాస్కర్, అనసాల మల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.

సదాశివపేట మున్సిపాలిటీలో..

స్తూవర్తుపురం దొంగలు

బిఆర్ఎస్ పార్టీ నాయకుల
కపు సైగల్లోనే దందా
ఎసిబి అధికారిలో విచారణ చేపట్టాలని
పట్టణ ర్రాదువెట్ ఫోరం అధ్యక్షుడు
విశాల్ డిమాండ్

సంగారెడ్డి, మార్చి12 (యదార్థవాది) దేవుడు వరం ఇస్తే సకల భోగభాగ్యాలు కలుగుతాయి. కానీ సదాశివపేట మున్సిపాలిటీ రాజకీయ నాయకులు అంద దందలు ఉంటే చాలు ఇష్టం వచ్చినంతా దోచుకో వచ్చు అట్టు న్నారుమున్సిపల్ బిల్ కలెక్టర్లు. సదాశివపేట మున్సిపల్ బిల్ కలెక్టర్లు తీరు చూస్తే రాత్రి పూట దొంగలు దోచ కట్టారు.పట్ట పగలు దోచుకుతినే వారుగా అవతారం ఎత్తారు మున్సిపాలిటీ బిల్ కలెక్టర్లని సదాశివపేట ర్రాదుయెట్ ఫోరం అధ్యక్షుడు విశాల్ పేర్కొన్నారు. అదివారం మీడియా సమావేశంలో మాట్లాడారు. పేట మున్సిపాలిటీ లో గడిచినమూడేళ్ల గా ర్రజలు కట్టిన ఇల్లి పన్నులు ఆ వినికిది పాల్పడుతూ మిగ్గేస్తున్నారనే ప్రచారం ముమ్మాటికి నిజమేనన్నారు. ప్రభుత్వ సొమ్మును అప్పనంగా మిగ్గేస్తే కమిషర్ ప్రజా ప్రతినిధుల ఏమి చేస్తున్నారని ర్రజ్ఞమెత్తారు. ఇందులో బి ఆర్ ఎస్ పార్టీ పాలక వర్గం పాత్రం ఉందని పట్టణ ర్రాదుయెట్ ఫోరం నిక్కచ్చుగా తెలువ తుందని అన్నారు. పట్టణంలో 10,900 ఇండ్ల ట్యాక్సు ర్రజలు కడుతున్న ప్రభుత్వ ఖజానాకు చేరడం లేదని అన్నారు. ర్రజలు కట్టిన ఇంటి పన్నుల వివరాలు బహిర్గతం చేయాలని డిమాండ్ చేశారు.పట్టణంలో రిక్షా కార్మికుడి నుంచి వ్యాపారం చేస్తున్నా వారి వరకు చేళ్లల్లో పన్నులు కట్టు తున్నారనితెలిపారు. గడిచిన మూడేళ్లలో కోట్ల రూపాయిలు ట్యాక్స్ ల రూపంలో కట్టినారని వాటికి తగిన ఆధారాలు మున్సిపాలిటీలో చూపడం లేదని పేర్కొన్నారు. రాజకీయ పార్టీల నాయకులతో పాటు బిల్ కలెక్టర్ల వరకు దోపిడీలో భాస్తాముల్లు గా ఉండటం%శాతం పై ఆర్రహం వ్యక్తం చేశారు. వారు కట్టిన వాటికి దోళశాతం%గ బిల్లులు ఇవ్వడం ఏమిటని ర్రశ్నించారు. ర్రతి. బల్లెట్ సమావేశాల్లో ర్రజల తరపున ఎన్నికైన కౌన్సిల్ సభ్యులు ఎందుకు ర్రశ్నించటం లేదనీ అన్నారు. వారికి అందరికీ సమన వాటాలు ఉన్నాయని ఆరోపించారు. అందుకే కౌన్సిల్ సభ్యులు ర్రశ్నించటం లేదని పేర్కొన్నారు. పేట మున్సిపాలిటీ లో బిల్ కలెక్టర్లకు కంప్యూటర్ ఆపరేటర్ వరకు దోచుకున్న అదిగే నాథుడే లేరని అన్నారు.వారికి తోడు అధికార రాజకీయ నాయకుల ఉండటం విశేషమన్నారు.నిత్యం ర్రజల సొమ్ము దోచు తిన్నున్నా వారు దృష్టి పెట్టారని ఆరోపించారు. పట్టణం లో ఇల్లు కట్టు కొనాలన్న ఇంటి ట్యాక్స్ కట్టాలన్న జనంలో భయన్ని పుట్టిస్తున్నారని పేర్కొన్నారు.పట్టణంలో ఇంటి పరిమిషన్ 50 చెలు లంచం కట్టాలి లేక పోతే ఇంటి పరిమిషన్ రావడం లేదని తెలిపారు.ఇలాంటి విధానం మున్సిపాలిటీ లో ఉండటం పై విచారం వ్యక్తం చేశారు.సొమ్మొక్కు మున్సిపల్ కమిషనర్ 24 లక్షలు స్వాహా చేశారని వారిలో ఇద్దరు బిల్ కలెక్టర్లు చెంద్ర శేకర్, రవి కుమార్ ఉన్నారని తెలుపటం పల్ల అందరిలో అనుమానాలు కలుగుతున్నాయని అన్నారు.వారి నుంచి కొంత మొత్తం రికవరీ చేశామని తెలుపటం విశేషమని పేర్కొన్నారు. గడిచిన మూడేళ్లలో కోట్లల్లో ఇంటి పన్నులు మిగ్గేశారని ఆరోపించారు. పేట మున్సిపాలిటీ అబ్జె వాహనాలు మున్సిపల్ ర్రెన్,కమిషనర్ వాడటం లేదనీ కానీ సంవత్సరానికి ఒక్కో వాహనం 4 చొప్పున బిల్లు పేట్రో సొమ్ము చేసుకుంటున్నారని తెలిపారు. గతంలో మున్సిపల్ అవినీతి పై లేఖలు కమిషనర్ ఇవ్వామని అతను ఎలాంటి చర్యలు చేపట్టలేదని పేర్కొన్నారు.పట్టణ ర్రజలు ఆస్తిపన్ను కావిర్పు అమపరం ఎంతైనా ఉందని తెలిపారు.మిరు కట్టిన బిల్లులు సక్రమంగా ఉన్నవో లేదని సరి చూసుకోవాలని అన్నారు.బి ఆర్ ఎస్ ర్రభుత్వంలో అబ్బి నంతా దోచుకు తినే వారు ఎక్కువ వరం తో పట్టణ ర్రజలు త్తీవంచకోలేక పోతున్నారని పేర్కొన్నారు. రోజు కష్టపడి సంపాదించిన సొమ్మును మున్సిపల్ ఇంటి ట్యాక్స్ రూపంలో ర్రభుత్వని కి చెల్లిస్తున్నా ఇంటి యజమానులు చిన్న గతియుతందని తెలిపారు.ఇంటి దొంగలను ఈశ్వరుడే పట్టనట్లు అనే చందనా%శాతం సదాశివపేట మున్సిపాలిటీ ఉండటం దురదృష్టకరమని అన్నారు.ర్రతి యేట ర్రభుత్వ ఆదాయంకు కోట్లల్లో గండి కొడుతున్నా తెలిపారు.అధికార అనాధికార పార్టీల కౌన్సిల్ సభ్యులు నోరు మేదక పోవడం వెనుక రహస్య ఎజెండా ఉందని అన్నారు. అందు వల్లే ఇష్ట రాజ్యాంగ దోచుక తిట్టున్నారని తెలిపారు. అందులో అందరికీ మామూళ్లు ఉన్నాయని పేర్కొన్నారు.

సదాశివపేట మున్సిపాలిటీని దోచుకున్నా బిల్ కలెక్టర్లు ఒక్కరూ ఇద్దరు తొలగించడం కాదని అందరి భాగస్వామ్యం తోనే కోట్లల్లో అవినీతి జరిగిందని అందరినీ బయట పెట్టాలని డిమాండ్ చేశారు.2020 నుంచి 2023 వరకు ఇంటి పన్నుల వాసుల్లో 24 లక్షల 28 వేల 215 రుపాయల అవినీతి జరిగిందని మున్సిపల్ కమిషనర్ విచారంలో తెలిందని అనుల విషయాలు ఇంకా తెలిసింది ఉందని అన్నారు.మినీతా 6 మంది బిల్ కలెక్టర్లు ఎంత కక్కారో తెలుపవన్నారు.ఆనిటేషన్ హతక పరం, విధి ర్రిక్ష ఏర్పాటు మున్సిపల్ వాహనాలు కి డీజిల్ వాడకంలో కోట్ల రూపాయల అవినీతి దాగి ఉందని అన్నారు. ఓ కో ఆప్షన్ సభ్యుడు నేటికీ మున్సిపాలిటీ గిధుల నుంచే తన ర్రవేట్ వాహనంకు ఎదో ఓ డీజిల్ బిల్లు పెట్టుతున్నారని పేర్కొన్నారు. ర్రజల సొమ్మును రాభంయువ్వు దోచుకున్న వారిపై కఠిన చర్యలు చేపట్టి వారి నుంచి సొమ్మును రికవరి చేయాలని డిమాండ్ చేస్తున్నామని అన్నారు. జిలేవలే సదాశివ పేట మున్సిపాలిటీ విజిలెన్స్ డి ఎస్పి తనిఖీ చేశారని,అవినీతి పై సమగ్ర విచారణతో పాటు విచారాలు చేకరిస్తూ నట్టు సమచారం ఉందని అన్నారు. త్వరలో ఎసిబి అధికారులకు ర్రిమాదు చేయనున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రాదుయిట్ ఫోరం నాయకులు పరమేశ్వర్ సతీష్, కుమార్ గౌడ్ రమేష్ సత్యం తదితరులు పాల్గొన్నారు.

ప్రజల మనసులు గెలిచిన వైకాపా

రామచంద్రాపురంలో ఘనంగా వైకాపా ఆవిర్భావ దినోత్సవం

రామచంద్రాపురం, మార్చి 12 (యదార్థవాది) వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని రామచంద్రపురం మండలంలోని రామిరెడ్డి పురంలో ఆదివారం ఆ పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించారు. వైయస్ రాజశేఖర్ రెడ్డి చిత్రపటానికి వేసి నివాళు లర్పించారు. పార్టీ జెండాను ఆవిష్కరించారు ఈ సందర్భంగా పార్టీ సీనియర్ నాయకులు దామోదర్ రెడ్డి మాట్లాడుతూ వైకాపా ప్రజల మనసులను గెలిచిన పార్టీ అని తెలిపారు. దివంగత నేత మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి మరణానంతరం రాష్ట్ర ప్రజలకు సేవ చేయాలన్న దృక్పథంతో అందరి కోరిక మేరకు జగన్మోహన్ రెడ్డి పార్టీని ప్రారంభించా రన్నారు. మండల పార్టీ కన్వీనర్ ఎద్దుల చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ ఎన్ని ఇబ్బందులకు గురిచేసినా అభిమానుల అండదండలతో రాష్ట్రమంతా పర్యటించి ప్రజల అభిమానం సంపాదించారని తాను ఒంటరి వాడు కాదని అందరివాడని నిరూపించుకున్నారన్నారు. 2014 ఎన్నికలలో ఓటమి చెందిన నిరాశ పడక ప్రజల పక్షాన పోరాడి, ప్రజా మనిషిగా 2019లో ఘన విజయం సాధించారని గుర్తు చేశారు.యంపిపి బ్రహ్మానందరెడ్డి మాట్లాడుతూ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జెండా నియమ రాష్ట్ర ప్రజలు సుభిక్షంగా ఉండాలని సంతోషం వ్యక్తం చేశారు. తిరిగి 2024లో అందరూ కలిసికట్టుగా వైకాపాను అధిక అధికారంలోకి తీసుకొని రావాల్సిందిగా విజ్ఞప్తి చేశారు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.ఎన్నికల నియమావళి అమలులో వున్నందున ఎలాంటి ఆర్భాటం లేకుండా కార్యక్రమం నిర్వహించారు. ఈకార్యక్రమంలో స్థానిక పివిపురం సర్పంచ్ టెండూల్కర్ , జడ్పీటీసీ సభ్యులు డిల్లీ భాను కుమార్ రెడ్డి , డివిజన్ల కన్వీనర్లు ఎంపిటిసి కొట్టే చంద్రశేఖర్ రెడ్డి,మునేంద్రబాబు యాదవ్, యద్దుల రాజేష్ భాస్కర్ రాయల్ ,పాటూరు నాధముని,పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పాఠశాలకు తప్పిన అగ్నిప్రమాదం

వరంగల్ మార్చ్ 12(యదార్థ వాది) కరీమాబాద్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆవరణలో కాంపౌండ్ వాల్ లో అంటుకున్న మంటలను చూసిన స్థానిక కార్పొరేటర్ మరుపల్ల రవి కురుమ అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందించిన వెంటనే వాహనం వచ్చి పొగ మంటలను ఆర్పి వేసినారు కార్పొరేటర్ మరపల్ల రవి రాత్రివేళ డివిజన్లోని వీధులలో కరెంటు స్తంభాలకు ఉన్నటువంటి విద్యుత్ లైట్లు వెలుగుతున్నాయో లేదోనని దసరా రోడ్ లో సాయంత్రం సమయంలో తిరుగుతున్నప్పుడు మంటను చూసి కార్పొరేటర్ అక్కడ ఆగి స్థానికులతో కలిసి గది లోపలికి మంటలతో వెళుతున్నవైరును అగ్ని ప్రమాదం జరగకుండా నీళ్లతో ప్రయత్నం చేశారు. అయినప్పటికీ పొగలు రావడం వలన మిల్స్ కాలనీ ఎస్సై సాంబయ్య అగ్ని అధికారులకు తెలుపగానే హుటాహుటిన అగ్నిమాపక వాహనం వచ్చి ఫైర్ ఇంజన్ ద్వారా మంటలను ఆర్పి వేశారు. మీల్స్ కాలనీఎస్సై సాంబయ్య అగ్నిమాపక అధికారులు స్థానికులు ఉన్నారు.

కాంగ్రెస్‌లో చేరిన బిఆర్ఎస్ నేతలు

దేవరుప్పుల, మార్చి 12 (యదార్థవాది): దేవరుప్పుల మండలం,గొల్లపల్లి గ్రామంలో 'దేవరుప్పుల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పెద్ది కృష్ణమూర్తి గౌడ్ సమక్షంలో బిఆర్ఎస్ పార్టీ నాయకు లు, కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో భారీగా చేరారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన నాయకులు,కార్యకర్తలు మాట్లాడుతూ దేశంలో రాహుల్ గాంధీ చేపట్టిన భారత్ జోడో యాత్ర తో దేశంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని భారత్ జోడో యాత్రకు కొనసాగింపుగా టిపిసిసి అధ్యక్షులు రేవంత్ రెడ్డి చేపట్టిన హాథ్ సే హాథ్ జోడో యాత్ర కు ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారని తెలంగాణ రాష్ట్రంలో బిఆర్ఎస్ పార్టీకి కాంగ్రెస్ పార్టీనే సరైన పోటీ అని టిపిసిసి అధ్యక్షులు రేవంత్ రెడ్డి అధ్వర్యంలో రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరడం ఖాయమని అన్నారు. పార్టీలో చేరిన వాళ్ళు గొల్లపల్లి గ్రామ వార్డు సభ్యులు తీగల సమ్మక్క వెంకన్న,కడారి అంజయ్య,దయ్యాల వెంకటేష్, కోనేటి వెంకన్న, జక్కి సత్తయ్య,కన్న ప్రసాద్,బట్ట కొండయ్య, బట్ట జానకి రాములు, బొండ్ల మారయ్య,వర్రే అంజయ్య,తీగల కుమార స్వామి,తీగల భాస్కర్. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ జాకిర్ తదితరులు పాల్గొన్నారు.

శిల్పారామంలో అలరించిన నృత్య ప్రదర్శన

ఉప్పల్, మార్చి 12 (యదార్థవాది)ఉప్పల్ మినీ శిల్పారామం లో వారాంతపు సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా ఆది వారం శ్రీ బాల త్రిపురసుందరి కూచిపూడి నృత్య నిలయం గురువర్యులు భవాని తొణు కుమారి గారి శిష్య బృందం చే కూచిపూడి నృత్య ప్రదర్శన ఎంత గానో అలరించింది. వాతాపి గణపతిమ్ భజేయఉ, కొలువైతివారంగా సాయి, వచ్చెను అల మేలు మంగ, భో శృభో, భావములోన దశావతారాలు అంశాలను ప్రదర్శించారు. ముఖ్య అతిథిగా చేసిన ఓఎస్‌డి హెచ్ఎండి ఏ రాంకిషన్, ఎచ్ ఎండి ఏ డిప్యూటీ ఈ ఈ కరుణ శ్రీలు విచ్చేసి కళాకారులను సత్కరించారు.

ముఖ్యమంత్రి బాగుండాలని...

ఢిల్లీ దర్గాలలో హోం మంత్రి ప్రార్థనలు

హైదరాబాద్ మార్చ్ 12 (యదార్థవాది) రాష్ట్ర హోంశాఖ మంత్రి మహ్మద్ మహమూద్ అలీ ఆదివారం ఢిల్లీలోని హజ్రత్ నిజాముద్దీన్ ఔలియా, హజ్రత్ అమీర్ ఖుస్రో మరియు హజ్రత్ జవాజా బఖ్తిబుద్దీన్ దర్గాలను సందర్శించారు. ప్రార్థనలకు హాజరైనప్పుడు పూలు, దండలు సమర్పించి ఫాతిహా పఠించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి ఆరోగ్యం బాగుండాలని ప్రార్థనలు చేశారు.అదేవిధంగా, రాష్ట్ర ముఖ్యమంత్రి కుటుంబ సభ్యుల ఆరోగ్యం బాగుండాలని ప్రార్థించారు. శాసనమండలి సభ్యురాలు కల్వకుంట్ల కవిత సమస్యలను పరిష్కరించాలని ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. పూజల అనంతరం హోం మంత్రి మాట్లడుతూ ఎమ్మెల్సీ కవితను ఇడి అనవసరంగా ఇబ్బంది పెడుతోందని, నిజానికి ఆమె మహిళలు రిజర్వేషన్ కోసం తన గళాన్ని పెంచుతున్నారన్నారు. దేశవ్యాప్తంగా ఉన్న మహిళలు కవితకు మద్దతుగా చేరుతున్నారనీ, కేంద్ర ప్రభుత్వం వారిని అణిచివేసేందుకు కేంద్ర ప్రభుత్వ ఏజెన్సీలను వాడుకుంటున్నారన్నారు. దర్గాలలో పూజలు చేస్తూ హోం మంత్రి తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి చెందాలని, ప్రజల శ్రేయస్సు కోసం ప్రార్థిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన దేశవ్యాప్తంగా మైనార్టీలు, ముస్లింల సంక్షేమం, అభివృద్ధి, శ్రేయస్సు కోసం ప్రార్థించారు. దేశవ్యాప్తంగా బిఆర్ఎస్ పార్టీ విస్తరణ విజయం కోసం ప్రార్థనలు చేశారు. దేశవ్యాప్తంగా ప్రజలలో గంగా-జమున తేహజీబ్ నాగరికత ఉండాలని ప్రార్థనలు చేశారు. కార్యక్రమంలో మలక్ పేట బిఆర్ఎస్ ఇంచార్జి అజమ్ అలి, ఫూరన్ అలి, షరీఫుద్దిన్ తదితరులు పాల్గొన్నారు.

ప్రతి మహిళ పారిశ్రామికవేత్తగా ఎదగాలి

చొప్పదండి ఎమ్మెల్యే సుంకె రవిశంకర్

బోయినిపల్లి, మార్చి12 (యదార్థవాది) రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండల కేంద్రానికి చెందిన సుధ స్వశక్తి మహిళా సంఘం లోని బిల్ల ఉషారాణి అనే మహిళ, మహిళా సంఘం ద్వారా 2,50 లక్షల రూపాయలు బ్యాంకు రుణం తీసుకొని లేడీస్ ఎంపోరియం,గిఫ్ట్ ఆర్థికల్ షాప్ నెలకొల్పి స్వయం ఉపాధి ద్వారా నెలకు 15 వేల రూపాయల ఆదాయాన్ని సమకూర్చుకుంటూ జీవనోపాధి పొందుతుంది.

ఈ నేపథ్యంలో చొప్పదండి ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ ఆదివారం సందర్శించి,బిల్ల ఉషారాణిని వివరాలు అడిగి, తెలుసుకొని వారిని అభినందించి, వారి సంఘానికి మంజూరు అయిన 24,545రూపాయల వి ఎల్ ఆర్ ప్రొసీడింగ్ కాపీని బిల్ల ఉషారాణికి అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రవిశంకర్ మాట్లాడుతూ మహిళలు సామాజిక ఆర్థికంగా,రాజకీయంగా ఎదగాలని, మహిళా సంఘాల అభ్యున్నతికి సీఎం కేసీఆర్ అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపట్టారని,మహిళా అంతర్జాతీయ దినోత్సవం సందర్భంగా బోయినిపల్లి మండలానికి చెందిన 709 మహిళా సంఘాలకు రూ.1,61,34,000 వడ్డీ లేని రుణం అందించడం జరిగిందని అన్నారు. మహిళా స్వాలంబనే లక్ష్యంగా బిఆర్ఎస్ ప్రభుత్వం,తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు పని చేస్తున్నారని చొప్పదండి ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి పర్లపల్లి వేణుగోపాల్,వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ లెంకల సత్యనారాయణ రెడ్డి,బారాస పార్టీ మండలాధ్యక్షులు కత్తెరపాక కొండయ్య,రైతు బంధు అధ్యక్షులు కొంకటి లచ్చిరెడ్డి,సెస్ డైరెక్టర్ కొట్టెపల్లి సుధాకర్,మండల కో-ఆప్షన్ సభ్యులు మహమ్మద్ అజ్జు,తడగొండ సర్పంచ్ చిందం రమేష్,స్తంభంపల్లి ఎంపిటిసి అక్కెనపల్లి ఉపేందర్, రామన్నపేట సర్పంచ్ కన్నం మధు,బోయినిపల్లి బారాస పార్టీ నాయకులు ఎడపల్లి బాబు, బొజ్జ నరేష్,నల్లగొండ అనిల్ కుమార్,గుంటి శంకర్,సంబ లక్ష్మీరాజం,కమల్ గౌడ్,కన్నం సాగర్,తడగొండ మాజీ ఎంపిటిసి కట్ట లింగయ్య, తదితర నాయకులు పాల్గొన్నారు.

మహిళా కమిషన్ కాదది.. కవిత కమిషన్

మహిళల పట్ల అసభ్యంగా మాట్లాడిన మంత్రులు, ఎమ్మెల్యేలపై చర్యలేవి?

బీజేపీ నాయకురాలు ఎం. రాజేశ్వరి

సికింద్రాబాద్ మార్చి 12 (యదార్థవాది) తెలంగాణ రాష్ట్రంలోని ఎమ్మెల్యేలు, మంత్రులు తాటికొండ రాజయ్య ఎర్రబెల్లి దయాకరరావు, శంకర్ నాయక్ లాంటి నాయకులు అధికారుల పట్ల ప్రజాప్రతినిధుల పట్ల అసభ్యంగా ప్రవర్తిస్తే ఒక ఎమ్మెల్సీ గా ఉన్న పాడి కౌశిక్ రెడ్డి రాష్ట్ర ప్రథమ మహిళ అయిన గవర్నర్ తమిళ సై అసెంబ్లీలో పాసయిన బిల్లులను ఆమోదించకుండా ముడ్డి కింద పెట్టుకుని కూర్చుంటారా అని అన్నప్పుడు ఎక్కడ ఉంది రాష్ట్ర మహిళ కమిషన్ స్పందించి ఎందుకు సుమోటోగా తీసుకొని పాడి కౌశిక్ రెడ్డికి కరీంనగర్ లో ఒక వేదికపై ఒక విద్యార్థితో బిఆరెస్ నాయకులు కవిత కాళ్లు మొక్కిస్తే ఎందుకు నోటీసులు జారీ చేయలేదని ఒక్క కవిత విషయంలో మాత్రమే బండి సంజయ్ కి నోటీసులు జారి చేయడం చూస్తే అది మహిళా కమిషన్ కాదని అది కవిత కమిషన్ లాగుందని బీజేపీ ఓబీసీ మోర్చా ఎంబీసీ సెల్ రాష్ట్ర కో కన్వీనర్ మల్లేశ్వరపు రాజేశ్వరి ప్రశ్నించారు. ,అధికార పార్టీ లోని మహిళా మంత్రులకు ఎమ్మెల్యేల మంత్రుల అసభ్య ప్రవర్తన కనిపించలేదా ఒక్క కవిత మాత్రమే మహిళనా సర్పంచ్ నవ్య ధరావత్ ప్రీతి అమ్నెషియా పబ్ కేసులో గవర్నర్ విషయంలో మహిళా మంత్రులు ఎందుకు స్పందించలేదని మిగతా వారు మహిళలు కాదా అని అన్నారు. ప్రతిపక్ష పార్టీ లోని మహిళా సంఘాల నాయకురాళ్లు ,ప్రతిపక్ష పార్టీలు ఎందుకు ఇదే తీరుగా స్పందించలేదన్నారు. .రాజకీయ నాయకులు మాట్లాడే బాష గురించి ఎవరినైనా తప్పు పట్టాల్సి వస్తే మొదటగా ముఖ్యమంత్రి మంత్రి నుంచే భాష విధానం మార్చుకునే అలవాటు చేసుకోవాలని అన్నారు. డబ్బు మీద ఆశతో మగవాళ్ళ కే పరిమితం అయిన మద్యం వ్యాపారంలో ముఖ్యమంత్రి కూతురుగా కుంభకోణం చేస్తే కాపాడేందుకు రాష్ట్ర మంత్రులు ,ఎంపీలు అంతా పరిపాలనా ను గాలికి వదిలేసి అమాయక ప్రజలను మద్యం పేరుతో వాళ్ల రక్తం తాగే బృహత్తర పదక రచన చేసి న ఒక మహిళా నేత ను ఎందుకు అరెస్టు చేయకూడదో అధికార పార్టీ మహిళా నేతలు చెప్పాలి. కేంద్ర దర్యాప్తు సంస్థలను దుర్వినియోగం చేస్తున్నారని పదే పదే ఆరోపణలు చేస్తున్న ముఖ్యమంత్రి ,అధికార పార్టీ మంత్రులు అదే రాష్ట్ర దర్యాప్తు సంస్థలను ఇష్టం వచ్చినట్లు దుర్వినియోగం చేస్తూ ప్రతిపక్ష పార్టీల నేతలను, ఎంతోమంది మేధావులును అక్రమ కేసులు పెట్టి అరెస్టు చేసి రోజుల కొద్దీ జైల్లో పెడితే మీ సాయి ఏటు పోయిందన్నారు. మీరు చేస్తే సంసారం ఇతరులు చేస్తే వ్యభిచారం అన్నట్లుగా వ్యవహరిస్తున్న రాష్ట్ర అధికార పార్టీ తీరును చూస్తే ప్రజాస్వామ్య విలువలను తుంగలో తొక్కుతున్నారని అన్నారు.

గుర్తు తెలియని శవం లభ్యం

పట్టణ ఇన్స్పెక్టర్ ఓ. వెంకటేష్

వేములవాడ, మార్చి12 (యదార్థవాది) రాజన్న సిరిసిల్ల జిల్లా, వేములవాడ పట్టణంలోని తిప్పపూర్ గ్రామం ములవాగు మంచినీళ్ళ బావిలో గుర్తు తెలియని మగ వ్యక్తి శవం ఉన్నదనే సమాచారంతో వేములవాడ పట్టణ పోలీసులు వెళ్ళి చూడగా వయసు సుమారుగా 35 - 40 సం.ఉన్న మగ శవం సుమారు 5.5 ఫీట్స్ ఎత్తు, చామన ఛాయా, తెలుపురంగు షర్టు పై ఎర్రని గీతలు,బ్లూ కలర్ జీన్స్, నలుపు రంగు నైలాన్ బెల్టు ను కలిగి ఉన్నాడని,శవం గురించి ఎవరికైనా సమాచారం తెలిసినట్లయితే వేములవాడ టౌన్ పోలీస్ స్టేషన్లో టౌన్ ఇన్స్పెక్టర్ ఒ.వెంకటేష్ (8812656413) కు గానీ,టౌన్ ఎస్ఐ ఎండి రఫీక్ ఖాన్ (7901129198)కు గానీ సమాచారం అందించాలని పట్టణ ఇన్స్పెక్టర్ ఓ. వెంకటేష్ తెలిపారు.

మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం

దేవరుప్పుల, మార్చి 12 (యదార్థవాది) దేవరుప్పుల మండలం పెద్దమడూరు గ్రామంలో ఆపదలో ఉన్నవారికి ఆపన్న హస్తం అందిస్తూ భాధిత కుటుంబాలకు అండ దండగా నిలుస్తున్నాడు పెద్దమడూర్ గ్రామానికి చెందిన బబ్బురి శ్రీకాంత్ గౌడ్ పెద్దమడూరు గ్రామానికి చెందిన సింగన బోయిన సోమనర్సయ్య అనారోగ్యంతో శనివారం మరణించగా ఇంటి పెద్ద దిక్కును కోల్పోయిన వారి కుటుంబ ఆర్థిక పరిస్థితుల దృష్ట్యా మానవత్వంతో స్పందించి 20 వేల రూపాయల ఆర్థిక సాయం అందజేసి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.ఆదివారం సోమనర్సయ్య మృదేహాన్ని గ్రామ ప్రజా ప్రతినిధులు బీఆర్ఎస్ పార్టీ నాయకులు సందర్శించి పూలమాలవేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించి శ్రీకాంత్ గౌడ్ ఇచ్చిన 20వేల రూపాయల నగదు ఆర్థిక సహాయాన్ని అందజేశారు.కార్యక్రమంలో మండల పార్టీ ఉపాధ్యక్షుడు నల్ల ఉమేష్ ఉపసర్పంచ్ మానుపాటి వెంకటేష్ గ్రామ పార్టీ అధ్యక్షుడు బండారి రాములు పాలకేంద్రం చైర్మన్ పెండల సత్యనారాయణ చంద్రగిరి సంపత్ మానుపాటి ఉపేందర్ దేవర సోమయ్య గోరుపెల్లి సంపత్ బోనగిరి మారయ్య కర్రె నరసింహులు చెరుకు జలంధర్ కర్రే లక్ష్మయ్య కారుపోతుల యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

పేదలపాలిటి పెన్నిధిగా కళ్యాణలక్ష్మీ

చొప్పదండి ఎమ్మెల్యే సుంకె రవిశంకర్

బోయినిపల్లి, మార్చి12(యదార్థవాది) రాజన్న సిరిసిల్ల జిల్లా, బోయినిపల్లి మండలంలోని బూరుగుపల్లి,కోరెం, స్థంభంపల్లి, దుంద్రపల్లి,మల్కాపూర్ గ్రామాలకు చెందిన 15 మంది లబ్దిదారులకు కళ్యాణలక్ష్మి చెక్కులను బోయినిపల్లి మండల పరిషత్ కార్యాలయంలో లబ్ధిదారులకు చెక్కులు పంపిణి చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సుంకె రవి శంకర్ మాట్లాడుతూ అన్ని వర్గాల అభివృద్ధి కోసం, తెలంగాణ ప్రభుత్వం, ముఖ్యమంత్రి కేసీఆర్ పని చేస్తున్నారని ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ అన్నారు. ప్రతి ఒక్కరి జీవితంలో వెలుగులు నింపేందుకు తెలంగాణ ప్రభుత్వం పని చేస్తుందని,కళ్యాణలక్ష్మి,షాదీ ముబారక్ పథకం ఆడబిడ్డలకు ఒక ఆర్థిక భరోసాగా ఉంటుందని చొప్పదండి ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి పర్లపల్లి వేణుగోపాల్,వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ లెంకల సత్యనారాయణ రెడ్డి,బారాస పార్టీ మండలాధ్యక్షులు కత్తెరపాక కొండయ్య,రైతు బంధు అధ్యక్షులు కొంకటి లచ్చిరెడ్డి,సెస్ డైరెక్టర్ కొట్టెపల్లి సుధాకర్,మండల కో-ఆప్షన్ సభ్యులు మహమ్మద్ అజ్జు,కొండగట్టు ఆలయ డైరెక్టర్ ముద్దం కవిత-రవీందర్ గౌడ్, కోరెం ఎంపీటీసీ డబ్బు మమత-సృజన్ రెడ్డి,తడగొండ సర్పంచ్ చిందం రమేష్,స్తంభంపల్లి ఎంపిటిసి అక్కెనపల్లి ఉపేందర్, రామన్నపేట సర్పంచ్ కన్నం మధు,బోయినిపల్లి బారాస పార్టీ నాయకులు ఎడపల్లి బాబు,బొజ్జ నరేష్,నల్లగొండ అనిల్ కుమార్,గుంటి శంకర్,సంబ లక్ష్మీరాజం,కమల్ గౌడ్,కన్నం సాగర్,తడగొండ మాజీ ఎంపిటిసి కట్ట లింగయ్య, తదితర నాయకులు పాల్గొన్నారు.

బండిని అరెస్టు చేయాలి

దేవరుప్పుల మార్చి 12 (యదార్థవాది) దేవరుప్పుల మండల కేంద్రంలో ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితపై అనుచిత వ్యాఖ్యలు చేసిన బిజెపి రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్ ని వెంటనే అరెస్టు చేసి,కఠినంగా శిక్షించాలని దేవరుప్పుల మండల కేంద్రంలోని జనగామ-సూర్యాపేట రహదారి చౌరస్తాలో బిఆర్ఎస్ మండలాధ్యక్షులు తీగల దయాకర్ గౌడ్,బిఆర్ఎస్ పార్టీ మహిళా విభాగం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ 'బండి సంజయ్ డౌన్ డౌన్. బిజెపి డౌన్ డౌన్..' అంటూ ధర్నా నిర్వహించి బండి సంజయ్ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి బస్వ సావిత్రి మల్లేశ్,దేవరుప్పుల గ్రామ సర్పంచ్ ఈదునూరి రమాదేవి నర్సింహారెడ్డి,ఎంపిటిసి తోటకూరి రేణుక కిష్టయ్య,జిల్లా నాయకులు పల్ల సుందర్ రాంరెడ్డి,మాజీ ఎంపిపి కొల్లూరి సోమయ్య,మహిళ సంఘాల నాయకురాళ్లు,బిఆర్ఎస్ మహిళా నాయకురాళ్లు,యూత్ నాయకులు,యువజన నాయకులు,బిఆర్ఎస్ సీనియర్ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

గౌడ సంఘం భవన నిర్మాణానికి నిధులు

బోయినిపల్లి, మార్చి12(యదార్థవాది) రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండలంలోని తడగొండ గ్రామ గౌడ సంఘం భవనం అదనపు పనుల కోసం చొప్పదండి శాసనసభ్యులు సుంకె రవిశంకర్ ను గ్రామ సర్పంచ్ చిందం రమేష్, బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు బత్తిని కమల్ గౌడ్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆదివారం కలిసి వినతి పత్రం ఇవ్వడం జరిగింది.ఇట్టి విషయమై ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ సానుకూలంగా స్పందించి,ఐదు లక్షల నిధులు మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రవిశంకర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ గౌడ కులస్తులను ఎంతో అభివృద్ధి చేశారని, తాడిచెట్లకు పన్ను కూడా రద్దు చేశారని గుర్తు చేశారు. అలాగే తాటి-ఈత చెట్లు పెంచాలని,అలాగే గౌడ సంఘం భవనం కూడా ఉండాలని దానికి పూర్తి మద్దతు ప్రభుత్వ పరంగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం ఉపాధ్యక్షులు బండారి మహేందర్ గౌడ్, కోశాధికారి చింతలకోటి లచ్చయ్య గౌడ్, ప్రధాన కార్యదర్శి బత్తిని మల్లయ్య గౌడ్,కార్యదర్శి బత్తిని లస్మయ్య గౌడ్, ఉయ్యాల పరశురాములు గౌడ్, చింతల కోటి మహేష్ గౌడ్, ఉయ్యాల లచ్చయ్య గౌడ్, బండారి శీను గౌడ్,బత్తిని దేవయ్య,వంగ వీరయ్య,వంగ తిరుపతి,ఉయ్యాల లచ్చయ్య, చింతలకోటి భూమయ్య, తదితరులు ఉన్నారు.

అభివృద్ధిపై చర్చకు తెలుగుదేశం సిద్ధం

తిరుపతి పార్లమెంట్ టిడిపి అధ్యక్షుడు గొల్ల నరసింహ యాదవ్

తిరుపతి, మార్చి 12 (యదార్థవాది) రాజంపేట పార్లమెంటు సభ్యులు, వైసీపీ నేత పెద్దిరెడ్డి మిథున్ రెడ్డితో తాము చర్చలకు సిద్ధంగా ఉన్నామని తెలుగుదేశం పార్టీ తిరుపతి పార్లమెంట్ అధ్యక్షులు గొల్ల నరసింహ యాదవ్ స్పష్టం చేశారు. తిరుపతి పార్లమెంట్ కార్యాలయం లో ఆదివారం ఆయన మీడియాతో మాట్లాడారు. తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ తన యువగళం పాదయాత్రలో అభివృద్ధి గురించి మంత్రి పెద్దిరెడ్డి కుటుంబానికి సవాల్ విసిరితే ప్రజాస్వామ్య బద్ధంగా స్వీకరించకుండా అనుచరులచే విమర్శలు చేయిస్తున్నారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. పాపాల పెద్దిరెడ్డి, పాపాల మిథున్ రెడ్డి అంటే వారిని వ్యక్తిగతంగా దూషించినట్లు కాదని రాష్ట్రంలో ఉన్న వైసీపీ పరిస్థితిని ఉద్దేశించి నారా లోకేష్ ఆ వ్యాఖ్యలు చేశారన్నారు. అయితే పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి ఇది అర్థం చేసుకోకుండా నారా లోకేష్ ను, టీడీపీ శ్రేణులను రెచ్చగొట్టే విధంగా వ్యాఖ్యలు చేస్తున్నారన్నారు.

నారా లోకేష్ తన యువగళం పాదయాత్ర మార్గంలో చర్చలకు రావాలని పెద్దిరెడ్డి కుటుంబానికి సవాల్ విసిరితే మిథున్ రెడ్డి మాత్రం తంబళ్లపల్లెకు రావాలని ప్రతి సవాల్ విసిరడం ఏమిటని ఆయన ప్రశ్నించారు. నారా లోకేష్ యువగళం మార్గం మార్చి తంబళ్లపల్లెకు ఎలా పోతారన్నారు. శాసనమండలి ఎన్నికల నేపథ్యంలో నారా లోకేష్ యువగళం పాదయాత్రకు రెండు రోజులు విరామం ప్రకటించారని ఆ తరువాత పెద్దిరెడ్డి మిథున్ రెడ్డితో తాము చర్చలకు స్వాగతిస్తామన్నారు. సుమారు నాలుగేళ్ల వైసీపీ పాలనలో వారు చేసిన అభివృద్ధి పనులపై శ్వేత పత్రం విడుదల చేయాలని నరసింహ యాదవ్ డిమాండ్ చేశారు. తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్నప్పుడు వచ్చిన పరిశ్రమలనే తాము తెచ్చినట్లు వైసీపీ నేతలు చెప్పుకోవడం సిగ్గు చేటన్నారు. వైసీపీ హయాంలో ఉమ్మడి చిత్తూరు జిల్లాకు ఏ పరిశ్రమలు తెచ్చారో వివరంగా పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి చెప్పాలన్నారు. చర్చలకు వారు సిద్ధమైతే పది మంది అనుచరులతో వారు వస్తే ప్రజాస్వామ్య బద్ధంగా మాట్లాడి వారికి సకల మర్యాదలు చేసి పంపుతామని ఆయన అన్నారు, నారా లోకేష్ గురించి వైసీపీ నేతలు అనవసర వ్యాఖ్యలు చేయడం మానుకోవాలని ఆయన హితవు పలికారు. ఉపాధ్యాయులకు రూ.5వేలు, పట్టభద్రులకు రూ.500 వంతున అధికార పార్టీ పంపిణీ చేస్తున్నట్లు తమ దృష్టికి వచ్చిందన్నారు. తిరుపతి టౌన్ లో ఓట్లు లేని ఇంట్లో 30 దొంగ ఓట్లు ఉన్నట్లు తమ పరిశీలనలో తేలిందన్నారు. తిరుపతి నియోజకవర్గం వ్యాప్తంగా పట్టభద్రులకు సంబంధించి 7వేలకు పైగా దొంగ ఓట్లు ఉన్నట్లు ఆయన ఆరోపించారు. ఈ దొంగ ఓట్లపై తాము ఎన్నికల కమిషనుకు ఫిర్యాదు చేస్తున్నట్లు చెప్పారు. ఓటర్లు విజ్ఞతతో ఆలోచించి ఓటు వేయాలని ఆయన కోరారు.

PRINTER, PUBLISHER, EDITOR AND OWNER, BINGI SATHAIAH YAADHARTHAVAADHI TELUGU DAILY, Printed at MEGHA Printers, H.No.11-52, Indira Nagar, Siddipet - 502 103. E-mail: yaadharthavaadhi@gmail.com
TEL TEL No.: 02022 # 11-52, INDRA NAGAR, PRASHANTH NAGAR, SIDDIPET - 502 103. PUBLISHED FROM: HO # 1-3-183/40/46/29, GANDHI NAGAR, HYDERABAD - 500 080.